Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 268 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 23-10-2025 పేజీలు : 12 వెల : 2/-

## కేటీఆర్, హరీష్ రావులతో కేసీఆర్ కీలక భేటీ



**-జూబ్లీహిల్స్ ఎన్నికపై చర్చ**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకుని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఇదే ఫలితాన్ని కోరుకుంటున్నారని నిరూపించాలని భారత రాష్ట్ర సమితి భావిస్తోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు ఎర్రవెల్లి ఫాంహౌస్ లో సమావేశం అయ్యారు. కేసీఆర్ పిలుపుతో కేటీఆర్, హరీష్ రావు ఎర్రవల్లి ఫాం హౌస్ కు వెళ్లి భేటీ అయ్యారు. జూబ్లీ హిల్స్ బై ఎలక్షన్ లో రోడ్ షో లు, ప్రచార వ్యూహం పై డిస్కషన్ చేసినట్లుగా తెలుస్తోంది. రాష్ట్రంలో తాజా రాజకీయ అంశాలు, వాటిని తమకు అనుకూల ప్రచారంతో దూసుకెళ్లాలని బీఆర్ఎస్ అగ్రనేతలు చర్చించినట్లు సమాచారం. మరోవైపు పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల

మిగతా 2లో

## ఇకపై సమ్మెలు బంద్




**-జెన్‌కో, ట్రాన్స్‌కో ఉద్యోగులకు ప్రభుత్వం ఆదేశాలు**

హైదరాబాద్ తెలంగాణలోని విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ సంస్థలు జెన్‌కో, టాన్స్‌కోలో రానున్న ఆరు నెలలపాటు సమ్మెలను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్‌కోకు చెందిన మూడు డిస్ట్రిబ్యూషన్ సంస్థల్లో, జెన్కోలోని ఉద్యోగులు ఎలాంటి సమ్మెకు దిగకూడదని ఆదేశాలు ఇచ్చింది. ఈ ఉత్తర్వులు నవంబర్ 10 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపింది. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. విద్యుత్ సరఫరా అనేది అత్యవసర సేవ కాబట్టి సమ్మెల వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలగకుండా ఈ చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది మే 10 నుంచి నవంబర్ 9

మిగతా 2లో

# ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి కావాల్సిందే

**- ఉస్మానియా నూతన ఆసుపత్రి భవనానికి డెడ్ లైన్**

**-భవన నిర్మాణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష**

**-రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

**-నిర్మాణ పనులు వేగవంతం చేయడం కోసం సమన్వయ కమిటీని ఏర్పాటు**



హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోన్న ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన సముదాయ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దీన్ని రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని రేవంత్ రెడ్డి సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల వేగవంతానికి వైద్య ఆరోగ్యం, ఆర్ అండ్

మిగతా 2లో



## శబరిమల స్వామిని దర్శించుకున్న ద్రౌపది ముర్ము

**-కేరళ పర్యటనలో రాష్ట్రపతి ముర్ముకు ప్రమాదం**

శబరిమల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కేరళలోని ప్రముఖ శబరిమల ఆలయాన్ని దర్శించుకున్నారు. బుధవారం (అక్టోబర్ 22) ఉదయం 11:50 గంటలకు సన్నిధానంలో అయ్యప్ప స్వామికి రాష్ట్రపతి ముర్ము ప్రార్థనలు చేశారు. 1970లలో డాలీలో మాజీ రాష్ట్రపతి వి.వి. గిరి శబరిమల అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. ఆయన తరువాత శబరిమల ఈ మందిరాన్ని సందర్శించిన రెండవ భారత రాష్ట్రపతిగా ముర్ము నిలిచారు. పతనంతిట్టలోని ప్రమద స్టేడియంలో ఉదయం ల్యాండింగ్ సమయంలో హెలిప్యాడ్ కుంగిపోయింది. అయితే, హెలికాప్టర్ ల్యాండ్ అయిన సమయంలో దాని టైర్లు ఒకవైపు బురదలో పూర్తిగా దిగబడిపోయాయి. దీంతో అక్కడ ఉన్న భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో హెలికాప్టర్‌ను అతి కష్టం మీద బురద నుంచి బయటకు నెట్టి సురక్షిత ప్రదేశానికి చేర్చారు. అదృష్టవశాత్తూ రాష్ట్రపతి ముర్ముకు ఏం కాలేదని అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక కాన్వాయ్‌లో పంబకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, పంపా నదిలో పాదాలు కడుక్కుని, గణపతి మందిరంతో పాటు అక్కడి దేవాలయాలను సందర్శించారు.



## నీరజ్ చోప్రాకు సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ హెూదా

**-రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా లాంఛనాల ప్రదానం**

2లో

## ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా తొలిరోజు భేటీలు




**- ప్రపంచస్థాయి గ్రంథాలయానికి శోభా గ్రూప్ రూ.100 కోట్లు**

**-తొలిరోజు భారత రాయబారులు, పారిశ్రామికవేత్తలతో భేటీ**

**-అమరావతి అభివృద్ధికి దుబాయ్ సంస్థ శోభా రియాల్టీ భారీ విరాళం**

**-రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని శోభా గ్రూప్‌కు ముఖ్యమంత్రి ఆహ్వానం**

**-అమరావతిని అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు వెల్లడి**



## నామినేషన్ స్క్రూటినీ వేళ సునీతపై సంచలన ఫిర్యాదు

**-తెరపైకి మాగంటి గోపీనాథ్ మొదటి భార్య కుమారుడు**

**-సునీత నామినేషన్ తిరస్కరించాలని ఫిర్యాదు**

## ఆమరణదీక్షకు సిద్ధమైన వైఎస్ షర్మిల

**చంద్రబాబుకు అల్టిమేటం**



2లో

## అల్పపడీనం ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు

**-పలు ప్రాంతాలకు ఫ్లాష్ ఫ్లడ్ అలర్ట్**



2లో

## తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టుల మూసివేత

**-అవినీతి ఆరోపణలే కారణం**



2లో

## హైదరాబాద్ శివార్లలో కాల్పుల కలకలం

**గోరక్షక్‌పై ఇబ్రహీం అనే వ్యక్తి కాల్పులు**



# ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి కావాల్సిందే

బీ, విద్యుత్, పోలీస్ మంత్రిత్వ శాఖతో పాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో వెంటనే ఓ సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రతి 10 రోజులకోకసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాల్సి ఉంటుందని అన్నారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యాక అక్కడి బందోబస్తు, ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల నిర్మాణానికి సంబంధించి ప్రతి నిర్మాణానికి ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. నిర్మాణాలపై 24 గంటల పాటు పర్యవేక్షించేలా ఆ అధికారికి పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించాలని చెప్పారు. వచ్చే జూన్ నాటికి నిర్మాణాల్నీ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వీ శేషాద్రి, శ్రీనివాస్ రాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, పోలీస్ డైరెక్టర్ జనరల్ బీ శివధర్ రెడ్డి, సీనియర్ అధికారులు వికాస్ రాజ్, క్రిస్టియానా చొంగ్తు, ఇలంబర్తి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన, తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ముషారఫ్ అలీ ఫారూఖీ ఇందులో పాల్గొన్నారు.

# ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా తొలిరోజు భేటీలు

అమరావతి ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి భారీ ఊతం లభించింది. దుబాయ్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ దిగ్గజం శోభా రియాల్టీ గ్రూప్, అమరావతిలో ప్రపంచ స్థాయి గ్రంథాలయం (లైబ్రరీ) నిర్మాణానికి రూ.100 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించింది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు చేపట్టిన దుబాయ్ పర్యటనలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. దుబాయ్‌లో శోభా రియాల్టీ గ్రూప్ ఛైర్మన్ రవి మేనన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రవి మేనన్ మాట్లాడుతూ అమరావతిలో గ్లోబల్ ప్రమాణాలతో ఒక స్టేట్ లైబ్రరీని ఏర్పాటు చేసేందుకు తమ సంస్థ తరఫున ఈ విరాళాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. శోభా గ్రూప్ తీసుకున్న ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. అమరావతిని ప్రపంచంలోని ఉత్తమ నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్న తన ఆశయానికి ఈ విరాళం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు.
ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులకు గల అపార అవకాశాలను చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించేందుకు ఏపీకి రావాలని రవి మేనన్‌ను ఆయన ఆహ్వానించారు.
అమరావతిని ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తున్నామని, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీ, విశాఖపట్నంలోని గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రాజెక్టులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్లు, పోర్టు ఆధారిత అభివృద్ధి జోన్లలో టౌన్‌షిప్‌లు, లగ్జరీ హోటళ్లు, ఐటీ పార్కులు, మాల్స్, కన్వెన్షన్ సెంటర్లు, ప్రీమియం హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టవచ్చని సూచించారు.
శోభా గ్రూప్ తమ ఆదాయంలో 50 శాతం సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయించడాన్ని చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం పీ4 నమూనాతో "జీరో పావర్టీ మిషన్" అమలు చేస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ దుబాయ్, ఒమన్, బహ్రెయిన్, ఖతార్, బ్రూనై దేశాలతో పాటు భారతదేశంలోని 14 రాష్ట్రాల్లోని 27 నగరాల్లో ప్రాజెక్టులు నిర్వహిస్తోందని రవి మేనన్ ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు హాజరుకావాలని శోభా రియాల్టీ యాజమాన్యాన్ని చంద్రబాబు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

# కేటీఆర్, హరీష్ రావులతో కేసీఆర్ కీలక భేటీ

అంశంపై ఎలా ముందుకెళ్లాలని సైతం కేటీఆర్, హరీష్ రావులతో కేసీఆర్ చర్చించే అవకాశం లేకపోలేదు. నేడు ఎర్రవల్లి ఫాంహౌస్‌లోనే జూబ్లీ హిల్స్ ఇన్చార్జ్ లతో కేసీఆర్ మీటింగ్ ఉంది. జూబ్లీహిల్స్ ప్రచార వ్యూహాలపై బీఆర్ఎస్ ఇన్చార్జిలకు కెసిఆర్ దిశా నిర్దేశం చేయనున్నారు.

**బీఆర్ఎస్ పార్టీ ప్లాన్ బి..**

ఎట్టి పరిస్థితుల్లోనూ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో నెగ్గి, సిట్టింగ్ సీటు కాపాడుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్ ప్లాన్ బీ తో రెడీగా ఉంది. మాగంటి సునీతతో పాటు దివంగత నేత పీజేఆర్ తనయుడు పి. విష్ణువర్ధన్ రెడ్డితో సైతం నామినేషన్ వేయించింది. ఒకవేళ సునీత దాఖలు చేసిన నామినేషన్లు రిజెక్ట్ అయితే విష్ణువర్ధన్ రెడ్డిని తమ అభ్యర్థిగా గెలిపించుకోవాలని సైతం ప్లాన్ చేశారు. గతంలో ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవంతో పాటు తండ్రి పీజేఆర్ నియోజకవర్గానికి చేసిన పనులను వివరించనున్నారు.

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆస్ట్రేలియా - ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ జోడి మెక్ కే తో ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిడ్నీలో సమావేశమయ్యారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ కీలకమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం స్టేట్ ఎంగేజ్ మెంట్ ఎజెండాలో చేర్చాలని కోరారు. ఏపీఈడీబీ, సీఐఐ, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా సంయుక్తంగా నిర్వహించే ఆస్ట్రేలియా-ఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రధాన ప్రాజెక్టుల్లో (ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో) భాగస్వామ్యం వహించేలా ప్రముఖ ఆస్ట్రేలియన్ సీఈవోలకు ఏపీ ప్రత్యేకతలను తెలియజేయాలని అన్నారు. తదుపరి సీఈవోల ఫోరం సెషన్లో ఏపీ భాగస్వామ్యాన్ని అనుమతించాలని, ఆ సెషన్ లో ప్రాధాన్యత రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను ప్రదర్శిస్తామని చెప్పారు. ఫోరం వాణిజ్య, పెట్టుబడుల ఎజెండాలో "ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ %-% గేట్ వే ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై ఉమ్మడి నివేదికలకు అవకాశం కల్పించాలన్నారు. ఏపీలోని కృష్ణపట్నం, విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియన్ కంపెనీలు భాగస్వామ్యం వహించేలా సహకారం అందించాలని కోరారు. నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే పార్టనర్ షిప్ సమ్మిట్ 2025కు ఫోరం నాయకత్వ బృందంతో కలసి హాజరుకావాలని మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెక్ కే మాట్లాడుతూ ఆస్ట్రేలియా, భారత్ దేశాల మధ్య ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడానికి 2012లో ఇరుదేశాల ప్రధానమంత్రుల నేతృత్వంలో ఫోరంను ప్రారంభించినట్లు చెప్పారు. ఇరుదేశాలకు చెందిన అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు ఇందులో భాగస్వాములుగా ఉన్నట్లు తెలిపారు. ఇరుదేశాల నడుమ వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యం, వలసలపై దృష్టిసారిస్తున్నామని అన్నారు. రెండు దేశాల మధ్య %వి%48.4 బిలియన్ల వాణిజ్య భాగస్వామ్యానికి మద్దతు ఇవ్వడంతోపాటు ద్వైపాక్షిక సహకారాన్ని పెంచడానికి విధానపరమైన మద్దతును అందిస్తున్నామని చెప్పారు. విధానపరమైన సహకారాన్ని సులభతరం చేసేందుకు సీఐఐతో కలసి పనిచేస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టుల మూసివేత

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో రవాణా శాఖ చెక్‌పోస్టుల విషయంలో ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టులను తక్షణమే మూసివేయాలని రవాణా శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం అక్టోబర్ 22న ఆదేశాలు వెలువడ్డాయి. గత ఆదివారం ఆంటీ కరప్షన్ బ్యూరో అధికారులు చెక్‌పోస్టులపై నిర్వహించిన మెరుపు దాడుల్లో భారీగా అవినీతి బయటపడింది.

**తక్షణం ట్రాన్స్ పోర్ట్ చెక్ పోస్టులను రద్దు చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు**

ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపా లను నిలిపివేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని చెక్‌పోస్టులను మూసివేయడంతో పాటు, అక్కడి సిబ్బందిని ఇతర చోట్ల వినియోగించుకోవాలి. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు (డీటీసీలు), జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారులు (డీటీవోలు) తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**వెంటనే మూసివేత నివేదికలను పంపాలని ఆదేశాలు**

చెక్‌పోస్టుల వద్ద ఉన్న బోర్డులు, బ్యారికేడ్లు, సిగ్నేజ్‌లను వెంటనే తొలగించాలి. ఇకపై అక్కడ ఎవరూ ఉండరాదు, సిబ్బందిని ఇతర శాఖలకు తరలించాలి. వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలి. ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన ప్రకటనలు ఇవ్వాలి. చెక్‌పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను సమీప డీటీవో కార్యాలయాలకు తరలించాలి. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలి. మూసివేత ప్రక్రియపై సమగ్ర నివేదికను బుధవారం సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలి..అని ప్రభుత్వం ఉత్తర్వుల్లో ఆదేశిచిది.

**పెద్ద ఎత్తున అవినీతి కేంద్రాలుగా మారిన ట్రాన్స్ పోర్ట్ చెక్ పోస్టులు**

ఈ నిర్ణయం వెనుక ప్రధాన కారణం అవినీతి ఆరోపణలు. గత ఆదివారం సంగారెడ్డి, కామారెడ్డి, కొమరం భీం, భద్రాద్రి కొత్తగూడెం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లోని చెక్‌పోస్టులపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీగా అక్రమ వసూళ్లు, అవినీతి బయటపడ్డాయి. ఇంతకుముందు ఆగస్టు 28న ప్రభుత్వం చెక్‌పోస్టులను ఎత్తివేస్తూ జీవో జారీ చేసినప్పటికీ, కొన్ని చోట్ల అవి ఇంకా కొనసాగుతున్నాయని ఏసీబీ దాడులు రుజువు చేశాయి. ఇంతకుముందు కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ సూచనల మేరకు జీఎస్టీ అమలు తర్వాత చెక్‌పోస్టుల అవసరం లేదని ప్రభుత్వం గుర్తించింది

**ఇతర రాష్ట్రాల్లో ఇప్పటికే ఎత్తివేత**

ఈ మూసివేతతో రాష్ట్రంలోని 14 బార్డర్ చెక్‌పోస్టులు పూర్తిగా తొలగిస్తారు. తాత్కాలిక పర్మిట్లు, ట్యాక్స్ చెల్లింపులు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. వాహన్ సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేసి, స్వచ్ఛంద ట్యాక్స్ చెల్లింపులు, పర్మిట్ జారీలను సులభతరం చేస్తారు. బార్డర్ జిల్లాల్లో 6 నెలల పాటు మొబైల్ స్క్వాడ్లు నడుపుతారు. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలతో ఈ-ఎన్‌ఫోర్స్‌మెంట్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేస్తారు.

# హైదరాబాద్ శివార్లలో కాల్పుల కలకలం

హైదరాబాద్ శివారు ప్రాంతంలో కాల్పుల ఘటన కలకలం రేపింది. మేడ్చల్ జిల్లా, పోచారం పరిధిలో ఒక వ్యక్తిపై గుర్తు తెలియని దుండగుడు కాల్పులు జరిపి పరారయ్యాడు. ఈ ఘటనలో సోను సింగ్ (ప్రశాంత్ సింగ్) అనే వ్యక్తి గాయపడగా, అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ప్రశాంత్ సింగ్ అని పోలీసులు గుర్తించారు. అతని గోరక్షక్‌గా తెలుస్తోంది. ఇబ్రహీం అనే వ్యక్తితో ప్రశాంత్ సింగ్‌కు వాగ్వాదం చోటు చేసుకుంది. ఆ వాగ్వాదం తీవ్ర స్థాయికి చేరడంతో ఇబ్రహీం తన వద్ద ఉన్న షార్ట్ గన్‌తో ప్రశాంత్‌పై కాల్పులు జరిపినట్లు సమాచారం. ప్రశాంత్ గాయపడటంతో చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాల్పులు జరిపిన అనంతరం ఇబ్రహీం పరారీలో ఉన్నాడు. పోచారం ఐటీ కారిడార్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా హైదరాబాద్ నగరంలో ఇటీవల నేరాలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఓ వైపు డ్రగ్స్ దందా సాగుతుండగా హత్యలు సైతం పెరిగిపోయాయి. గతంలో దోపిడీ దొంగలు గన్లతో బెదిరించి చందానగర్లో ఓ బంగారం దుకాణంలో చోరీ చేశారు. ఇటీవల మెట్రో స్టేషన్లో ఓ వ్యక్తి వద్ద బుల్లెట్ దొరకడం కలకలం రేపింది. తాజాగా పోచారంలో కాల్పులు చోటు చేసుకోవడంతో శాంతిభద్రతలపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా గన్ కల్చర్ పెరుగుతుండటంపై కలవర పడుతున్నారు.

# ఆమరణదీక్షకు సిద్ధమైన వైఎస్ షర్మిల

అమరావతి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమయ్యారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ (ఎన్టీఆర్ వైద్యసేవ) బిల్లుల్ని చెల్లించడంలో విఫలం కావడంతో ప్రైవేటు ఆస్పత్రులు సేవల్ని నిలిపేశాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్య శ్రీ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడ ఆంధ్రరత్న భవన్ వద్ద వైఎస్ షర్మిల నిరసన తెలిపారు. వర్షంలో తడుస్తూ స్ట్రేచర్ పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఆరోగ్య శ్రీని అనారోగ్యశ్రీ గా మార్చారని షర్మిల ఆందోళన వ్యక్తం చేసారు. ఆరోగ్య శ్రీ పథకం పెట్టి వైఎస్సార్ దేవుడైతే, పథకాన్ని ఆపి చంద్రబాబు రాక్షసుడు అయ్యాడంటూ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆరోగ్య శ్రీ పేరు ఏదైనా సరే పథకాన్ని కొనసాగించాలని కోరారు. నారావారి ఆరోగ్య సేవా అని పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదన్నారు. వెంటనే 2700 కోట్లు ఆస్పత్రులకు విడుదల చేయాలన్నారు. గతంలో వైసీపీ 2 వేల కోట్లు బకాయిలు పెట్టింది సరే మీ బుద్ధి ఎటుపోయిందని కూటమి సర్కార్ ను ప్రశ్నించారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని బంద్ పెట్టే కుట్ర జరుగుతుందని షర్మిల ఆరోపించారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని కోమాలో నెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించారు. వైఎస్ కి గొప్ప పేరు తెచ్చి పెట్టిన పథకం ఆరోగ్య శ్రీ అని, పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకొని పథకాన్ని రూపకల్పన చేశారన్నారు. కూటమి సర్కార్ వైఖరి చూస్తుంటే ఆరోగ్య శ్రీ కొనసాగించే పరిస్థితి లేదని, బిల్లులు చెల్లించలేదు అని గత 14 రోజులుగా ప్రైవేట్ ఆసుపత్రులు వైద్య సేవలను నిలిపి వేశారని షర్మిల తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు వైద్య సేవలు నిలిపి వేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం చెప్పాలని షర్మిల కోరారు. ఆరోగ్య శ్రీ అందకుండా పడుతున్న బాధలకు సమాధానం ఎవరు చెప్తారని ప్రశ్నించారు. ఆరోగ్య శ్రీ తీసివేస్తే మళ్ళీ ఆస్తులు అమ్ముకొని ట్రీట్మెంట్ చేయించుకోవాలా అని ప్రశ్నించారు. లేకుంటే వైద్యం అందలేదు అని చనిపోవాలా అని అడిగారు. ఆరోగ్య భద్రత ఇవ్వని మీరు ముఖ్యమంత్రి పదవిలో ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. కూటమి పాలన 16 నెలల్లో 5900 కోట్ల మేర బిల్లులు పెట్టారని,ఇందులో 5200 కోట్లు మాత్రమే చెల్లించారన్నారు. ఇంకా 700 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు ఆరోగ్య శ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించక పోతే తాను ఆమరణ దీక్షకు దిగుతానని హెచ్చరించారు.

## అల్పపడీనం ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు

అమరావతి తమిళనాడు పై ఏర్పడిన అల్లపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెడ్ అలర్ట్ జారీ చేసిన ఆరు జిల్లాల్లో 204.5 మి.మీ. కంటే ఎక్కువ వర్షపాతం కురుస్తుందని అంచనా వేస్తున్నారు. 25 వ తేదీ వరకు మొత్తం కోస్తా, తూర్పు రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండి ప్రకటించింది. ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, ప్రకాశం, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ అయింది. బుధవారం ఉదయం 8:30 నుంచి 10 గంటల వరకు మంచి వర్షాలు కురిసినట్లు రియల్‌టైమ్ డేటా తెలిపింది. బాపట్ల, కృష్ణ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు అరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ముఖ్యంగా ఉదయం, రాత్రి సమయాల్లో తీవ్ర వర్షాలు పడే అవకాశం ఉంది. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కూడా మంచి వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది గట్టి గాలులు, మెరుపులు, ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉంది.
అనంతపురం, శ్రీ సత్యసాయి, కుర్నూలు, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. సాయంత్రం సమయాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, నిపుణులు ప్రకటించారు. వర్షాలు మధ్యస్థంగా ఉన్నప్పటికీ, 30-40 కి.మీ./గం గాలులు ఉంటాయని అంచనా వేస్తున్నారు. అరేబియా సముద్రం, బంగాళాఖాతాల్లో రెండు అల్ప పీడనాలు ఏర్పడ్డాయి. తమిళనాడు పై లోప్రెషర్ వ్యవస్థ తూర్పు దిశలో కదులుతూ, పుడుచ్చేరి, సౌత్ కోస్టల్ ఏపీ తీరాలకు ప్రభావం చూపుతోంది. ఈ వ్యవస్థల ప్రభావంతో తమిళనాడు, కేరళ, కర్ణాటకలో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఐఎండి ప్రకారం, అక్టోబర్ 26 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయి. ఐఎండీ ట్రాపికల్ వెదర్ అవుట్‌లుక్ ప్రకారం, అక్టోబర్ 24-25 నుంచి బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఒడిశా, ఉత్తర ఆంధ్ర తీరాలు ప్రభావితం కావచ్చు. ఆంధ్రప్రదేశ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ హై అలర్ట్ ప్రకటించింది. జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ అధికారులు రిలీఫ్ క్యాంపులు, ఎవాక్యుయేషన్ ప్లాన్లు సిద్ధం చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని ఐఎండీ హెచ్చరించింది.

## ఇకపై సమ్మెలు బంద్

వరకు పవర్ కార్పొరేషన్లలో సమ్మెలపై తెలంగాణ ప్రభుత్వం నిషేధం విధించిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ఆరు నెలల పాటు నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. భారత్‌లో సమ్మె చేసే హక్కు అందరి కార్మికులకు ఉంది. అయితే ఇది ప్రాథమిక హక్కు కాదు. చట్టబద్ధమైన హక్కు. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్, 1947తో పాటు పలు కార్మిక చట్టాల ప్రకారం కొన్ని రంగాల కంపెనీల్లో పరిమితులు, నిబంధనలకు లోబడి సమ్మెలు చేపట్టే హక్కు ఉంది.

**సమ్మె చేస్తే ఏమవుతుంది.?**

ఎప్పుడైనా అత్యవసర వస్తుసేవలు అందించే కంపెనీల్లో ఉత్పత్తి, సేవలు నిలిచిపోకుండా ఈ హక్కులపై పరిమితులు విధించే హక్కు ప్రభుత్వాలకు ఉంటుంది. తెలంగాణ ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్, జాతీయ ఎస్మా కొన్ని నిబంధనలు రూపొందించాయి. దాని ప్రకారం, ఎసెన్షియల్ అని డిక్లేర్ చేసిన వస్తుసేవల కంపెనీల్లో సమ్మెలు చేయడంపై ప్రభుత్వం నిషేధం విధించొచ్చు. ఆరు నెలల వరకు ఈ పరిమితులు విధించే అవకాశం ఉంది. ఆదేశాలను అతిక్రమించి ఉద్యోగులు సమ్మెల్లో పాల్గొంటే, సమ్మెలను ప్రారంభిస్తే వారిపై జరిమానాలు విధించొచ్చు. వారిని సస్పెండ్ చేయొచ్చు. ఇక అతిక్రమణలు తీవ్రంగా ఉంటే జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉంది. సమ్మె చేయడం చట్టబద్ధమైన హక్కు కాబట్టి నిషేధం విధించిన సమయంలో అది ఇల్లీగల్ అవుతుంది. ఈ నిషేధం సమయంలో సమ్మె చేస్తే దాన్ని క్రిమినల్ నేరంగా పరిగణిస్తారు.

## నీరజ్ చోప్రాకు సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ హెూదా

న్యూఢిల్లీ భారత జావెలిన్ సంచలనం, రెండుసార్లు ఒలింపిక్ పతకాల విజేత నీరజ్ చోప్రా ఖాతాలో మరో అరుదైన గౌరవం చేరింది. ఆయనకు భారత ప్రాదేశిక సైన్యంలో (టెరిటోరియల్ ఆర్మీ) గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హెూదాను ప్రదానం చేశారు. ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లో ఈరోజు జరిగిన ఓ కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ లాంఛనాన్ని పూర్తి చేసి, నీరజ్ భుజంపై గౌరవ చిహ్నాలను అలంకరించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ నీరజ్ చోప్రా పట్టుదల, దేశభక్తి, నిబద్ధతకు నిలువుటద్దం వంటి వారని కొనియాడారు. క్రీడారంగంలో ఆయన సాధించిన అద్భుత విజయాలు దేశానికి గర్వకారణమని, ఆయన క్రీడాకారులకు, సైనిక దళాలకు ఒకేలా స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఇతర ఉన్నతాధికారులు, నీరజ్ కుటుంబ సభ్యులు హాజరయ్యారు.నీరజ్ చోప్రా 2016 ఆగస్టు 26న రాజ్‌పుతానా రైఫిల్స్‌లో నాయబ్ సుబేదార్‌గా భారత సైన్యంలో చేరారు. అప్పటి నుంచి క్రీడల్లో రాణిస్తూనే దేశానికి సేవ చేస్తున్నారు. టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించిన ఆయన, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రజతం గెలుచుకున్నారు. ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్‌లోనూ ఆయన స్వర్ణ పతకాలు సాధించారు. దేశానికి ఆయన అందించిన సేవలు, క్రీడల్లో సాధించిన విజయాలకు గుర్తింపుగా.. నీరజ్ చోప్రాకు ఈ గౌరవ హెూదాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఏడాది ఏప్రిల్ 16నే ఆమోదించారు. దీనికి సంబంధించిన అధికారిక కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించారు. నీరజ్ చోప్రా ఇప్పటికే పద్మశ్రీ, మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున అవార్డులతో పాటు పరమ విశిష్ట సేవా పతకం, విశిష్ట సేవా పతకం వంటి సైనిక పురస్కారాలను కూడా అందుకున్నారు.

## నామినేషన్ స్క్రూటినీ వేళ సునీతపై సంచలన ఫిర్యాదు

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నిక వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పెద్ద సంఖ్యలో దాఖలైన నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ కొనసాగుతోంది. అందులో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత పైన సంచలన ఫిర్యాదు వచ్చింది. మాగంటి గోపీనాథ్ వారసుడిని తానే అంటూ తారక్ ప్రద్యుమ్న తెర పైకి వచ్చారు. తన తల్లి మాలినీ దేవిని గోపీనాథ్ వివాహ చట్ట ప్రకారం పెళ్లి చేసుకున్నారని తెలంగాణ ఎన్నికల అధికారికి లేఖ రాసారు. సునీత ఎన్నికల అఫిడవిట్ లో చెబుతున్న వివరాల్లో నిజం లేదని ఫిర్యాదు చేసారు. ఇదే సమయంలో ఈసీ కీలక నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ సునీత పైన ఫిర్యాదులను ముందుగానే అంచనా వేసింది. దీంతో, పీజేఆర్ తనయుడు విష్ణు వర్ధన్ రెడ్డి తో మరో నామినేషన్ దాఖలు చేయించింది. ఇప్పుడు ఊహించినట్లుగానే సునీత పైన మాగంటి గోపీనాథ్ మొదటి భార్య కుమారుడు ప్రద్యుమ్న ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.సునీత మాగంటి భార్య కాదని ఆరోపించారు. అంతేకాకుండా సునీత నామినేషన్ రద్దు చేయాలని ఈసీకి ప్రద్యుమ్న వినతి చేశారు. ఈ మేరకు ఎన్నికల అధికారికి లేఖ రాసారు. మాగంటి ఎమ్మెల్యే అఫిడవిట్‌లో తన తల్లి మాలిని పేరు చూపించకుండా సునీత పేరు పెట్టారని.. తన తల్లి మాలినితో గోపీనాథ్‌కు విడాకులు కాలేదని ప్రద్యుమ్న తన ఫిర్యాదులో వివరించారు. మాగంటి గోపినాథ్‌తో సునీత లీవ్ ఇన్ రిలేషన్‌లో ఉన్నట్లు వెల్లడించారు. సునీత ఇచ్చిన ఫిర్యాదు పరిశీలించిన ఎన్నికల అధికారులు మాగంటి గోపీనాథ్‌కు సునీతా గోపినాథ్ రెండో భార్య అనే విషయాన్ని తేల్చాల్సిన బాధ్యత తమది కాదని స్పష్టం చేసారు. ఈ వ్యవహారం కోర్టులో తేల్చు కోవాల్సి ఉంటుందని సూచించారు. దీంతో మాగంటి సునీత నామినేషన్‌కు లైన్ క్లియర్ చేసారు. అదే సమయంలో సునీతకు మరింత సమాచారంతో డిక్లరేషన్ దాఖలు చేయాలని సూచించారు. అటు సునీత నామినేషన్ సమయంలో ఎలాంటి సమస్య వచ్చినా, పార్టీ అభ్యర్దిగా పోటీ చేసేలా విష్ణు వర్ధన్ రెడ్డితో నామినేషన్ దాఖలు చేయించారు. ఇప్పుడు సునీత నామినేషన్ ఆమోదం పొందటంతో ఉప సంహరణ సమయంలోనే విష్ణు తన నామినేషన్ విత్ డ్రా చేసుకోనున్నారు. ఇక, నేడు కేసీఆర్ పార్టీ నేతలతో జూబ్లీహిల్స్ ఎన్నికలో అమలు చేయాల్సిన వ్యూహాల పైన దిశా నిర్దేశం చేయనున్నారు.

### సిఐటియు రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లు విడుదల

### డిసెంబర్ 7 - 9వ తేదిలలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం.



సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ మెదక్ లో జరిగే సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మెదక్ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం అన్నారు. బుధవారం నర్సాపూర్ మండల కేంద్రంలో సిఐటియు రాష్ట్ర 5వ మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మికులకు అన్యాయం చేసిందని, కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేయడం లేదన్నారు. ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పి.యఫ్, కనీస సౌకర్యాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిన్దన్నారు. కార్మికుల సమస్యలను చర్చించడానికి డిసెంబర్ 7,8,9 తేదీలలో మెదక్ పట్టణంలో జరిగే సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతుందని, మొదటిరోజు 7వ తేదీన బహిరంగ సభ, 8,9 తేదీలలో రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కావున ఈ మహాసభల విజయవంతానికి కార్మికులు, కర్షకులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, జిల్లా నాయకులు అసిఫ్, నాయకులు చెంద్రయ్య, నర్సింలు, లక్ష్మయ్య, అనిల్, శంకరయ్య, మల్లేశం, స్వాతంత్ర తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి.

### ఈ నెల 25 తో ముగియనున్న సర్వే..

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపు....



సత్యమేవ జయతే : వికారాబాద్ జిల్లా : తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్బంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ .తెలంగాణ. జిఓవి .ఇన్ /తెలంగాణారిసింగ్ అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలియ చేశారు..

### పదవీ విరమణ పొందిన హెూంగార్డు మహేష్ సేవలు అభినందనీయం.

### జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి.



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా: వికారాబాద్ జిల్లా పదవి విరమణ పొందిన హెూంగార్డ్ మహేష్ సేవలు అభినందనీయమని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం నాడు పదవీ విరమణ పొందిన హెూంగార్డు అధికారి మహేష్ ను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... "సుదీర్ఘ కాలం పాటు క్రమశిక్షణతో, అంకితభావంతో విధులు నిర్వహించిన హెూంగార్డు మహేష్ సేవలు ఎంతో అభినందనీయం. హెూంగార్డుగా మహేష్ పోలీసు శాఖకు అందించిన సేవలు మరువ లేనివని అన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు . ఆయన భవిష్యత్తు జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆశిస్తున్నానని ఆకాంక్షించారు.జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మహేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కి జ్ఞాపికను అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్ ఆర్ ఐ డేవిడ్ , జిల్లా హెూం గార్డ్స్ ప్రెసిడెంట్ సుధాకర్ ,తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రెటరీ చాంద్ పాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు..

### ప్రతీ నెలా 10 స్కానింగ్ కేంద్రాలను

### తనిఖీ చేస్తున్నాం.. పెద్దపల్లి డీఎంహెచ్‌వో డాక్టర్ వాణి శ్రీ




సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లాలో 32 స్కానింగ్ సెంటర్లు ఉండగా, ప్రతీ నెల 10 చొప్పున తనిఖీ చేస్తున్నామని డీఎంహెచ్‌వో డాక్టర్ వాణి శ్రీ తెలిపారు. కల్టెరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పీసీసీ ఎన్‌డీటీ అడ్వైజరీ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు.గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం –1994 (పీసీపీ ఎన్‌డీటీ) ప్రకారం పుట్ట బోయే బిడ్డ అడ, మగ అని చెప్పడం నేరమని, లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయమని అడిగిన వారికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10వేల జరిమానా విధిస్తామని డీఎంహెచ్‌వో తెలిపారు. ఈ సమావేశంలో పిల్లల వైద్య నిపుణులు రవీందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీ రాకేశ్, రెడ్ క్రాస్ సోసైటీ అధ్యక్షుడు రాజగోపాల్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు స్నేహ, తదితరులు పాల్గొన్నారు.

# అందరూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన





ఐసిటీ వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ ఏబి పండిట్







సత్యమేవ జయతే/నర్సాపూర్:అందరూ పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే సౌరశక్తి వాయుశక్తి వంటి పునరుత్పత్తి శక్తు లను వినియోగించి శక్తిని సమర్థవంతంగా ఉపయో గించుకోవాలని ప్రతి ఒక్కరూ పర్యావరణ ప్రాముఖ్యతపై అవగాహన పెంచుకోవాలని ఐసిటి ముంబై వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఏబి పండిట్ పేర్కొన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో కెమికల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఆస్త్ర 2025 – ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిటి ముంబై వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఏబి పండిట్ హాజరై మాట్లాడుతూ కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు భవిష్యత్తులో అద్భుతమైన అవకాశాలు ఉంటాయని ఆయన విద్యార్థులకు తెలిపారు.

అనంతరం శ్రీ విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కేవీ విష్ణు రాజు మాట్లాడుతూ తరగతి గదిలో బోధనలకంటే ప్రాక్టికల్ గా నేర్చుకోవడం వల్ల ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవడం జరుగుతుందని ఈ కెమికల్ రంగంలో ప్రాక్టికల్ ఆధారిత ప్రాముఖ్యత ఉంటుందని ఆయన విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా జాతీయస్థాయి రియాక్ట్ ఓ కార్ పోటీలలో బి.వి.ఆర్.ఐ.టి కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విష్ణు విద్యా సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ కళాశాల మేనేజర్ బాపిరాజు టిఎల్ఎన్ సురేష్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# కంటి స్కానింగ్ కోసం ఉచిత క్యాంపులు.







### శంకర్ నేత్రాలయ సౌజన్యంతో ఉచిత కంటి పొరల స్కానింగ్ క్యాంపులు..

### ఎంపీడీవోలు మెడికల్ అధికారులు కలిసి క్యాంపులు నిర్వహించాలి.

### జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్.

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా : వికారాబాద్ జిల్లా లో ప్రజలకు కంటి వ్యాధి మరియు కంటి పొరలకు సంబంధించి కంటి స్క్రీనింగ్ చేయడానికి శంకర్ నేత్రాలయము హైదరాబాద్ వారు ముందుకొచ్చారని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జూమ్ సమావేశము నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అన్ని మండలాలో ఏం పి డి ఓ లు ,మెడికల్ అధికారులు కలిసి మెడికల్ క్యాంపు నిర్వహణకు చర్యలు చేపట్టాలని సూచించారు. క్యాంపు నిర్వహణకు లొకేషన్ గుర్తించడం, కంటి చూపు తక్కువ ఉన్న వారిని , మరియు కంటి వ్యాధి తో బాధ పడుతున్న వారిని క్యాంపు కు తీసుకురావడం , క్యాంపు నందు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడము పై పలు సూచనలు చేశారు. పి ఎచ్ సి లలో మరమ్మత్తు పనులు పూర్తి అయ్యాయా, పెండింగ్ ఏమైనా ఉన్నాయని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్దిదారులకు ఉపాది హామీ పథకం క్రింద 90 రోజులు పని దినాలు కల్పించాలని, ఎస్ బి ఎం క్రింద ఒక మరుగు దొడ్డి మంజూరు చేయాలనీ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా బ్యాంకుల ద్వార ఒక లక్ష రూపాయలు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు అప్పుగా ఇంప్పించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ లు సుదీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ , డి ఏం అండ్ ఎచ్ ఓ పవిత్ర, ఏం పి డి ఓ లు, ఏ పి ఓ లు, ఎ పి ఎం లు , మెడికల్ ఆఫీసర్స్ సంబంధిత అధికారులు తదిరులు ఉన్నారు..

### రాజన్న సిరిసిల్ల అడిషనల్ కలెక్టర్‌గా గరిమా అగర్వాల్.. ముగ్గురు ఐఏఎస్‌లకు అదనపు బాధ్యతల్లో మార్పులు..

సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల అడిషనల్ కలెక్టర్‌గా గరిమా అగర్వాల్‌ను ప్రభుత్వం నియమించింది. అలాగే, మరో ముగ్గురు అధికారుల అదనపు బాధ్యతల్లో మార్పులు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ కార్యదర్శిగా రఘునందర్‌రావుకు అదనపు బాధ్యతలు ఇచ్చారు. దేవాదాయశాఖ డైరెక్టర్‌గా ఎస్ హరీశ్‌కు, గనులశాఖ డైరెక్టర్ భవేష్ మిశ్రాకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలను గరిమా అగర్వాల్‌కు అప్పగించింది. గరిమా అగర్వాల్ ప్రస్తుతం సిద్దిపేట అదనపు కలెక్టర్‌గా సేవలందిస్తున్నారు. గరిమా అగర్వాల్ ఇంతకు ముందు కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా సేవలు అందించారు. 2019 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన గరీమా అగర్వాల్ యాదాద్రి భువనగిరి జిల్లా ట్రైనీ కలెక్టర్‌గా రెండేళ్లు, కరీంనరగ్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా రెండేళ్లు పని చేశారు.



సత్యమేవ జయతే

గురువారం 23 అక్టోబర్ 2025

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు ఎస్పీ రాములు నాయక్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా:వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్, పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ కార్యకర్త మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా :పూడూరు మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మల్లేష్ మరణవార్త తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## రాయిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టిఫిన్ బాస్కెట్‌లు, వాటర్ బాటిళ్లు పంపిణీ





(సత్య మేవ జయతే)బి మనూర్(సంగారెడ్డి జిల్లా, మనూర్ మండలం, రాయిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో యూత్ ఫర్ హ్యుమానిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టిఫిన్ బాస్కెట్లు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, తమ యువత విద్యాభివృద్ధికి తోడ్పడుతూ, పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా సహకారం అందిస్తామని తెలిపారు. పాఠశాల అవసరాలను తీర్చడానికి ముందుకు వచ్చిన యువతను ప్రధానోపాధ్యాయురాలు నీలమ్మ అభినందించారు.

ఈ కార్యక్రమానికి టిఫిన్ బాస్కెట్లు, వాటర్ బాటిళ్లను అందించిన జాకీర్ మరియు అజర్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అసోసియేషన్ సభ్యులు జాకీర్, అమీర్, అజర్, హాశం, సంగమేశ్, జహీర్, అసద్, రెహ్మాన్ మరియు గ్రామస్తులు షఫీ , రవి పాల్గొన్నారు.

# పరిగి లో ఘనంగా నిర్వహించిన పోలీస్ ఫ్లాగ్ డే.

### ఫ్లాగ్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే,రామ్మోహన్ రెడ్డి జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి. పోలీసులు చేస్తున్న సేవలు వెలకట్టలేనిది. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..







సత్య మేవ జయతే : వికారాబాద్ జిల్లా :పోలీస్ ఫ్లాగ్ డే పురస్కరించుకుని బుధవారం నాడు పరిగి పట్టణంలోని ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో పరిగి సబ్ డివిజన్ పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మరియు వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ ఫ్లాగ్ డే అనేది మనందరికీ గర్వకారణమైన దినమని అన్నారు. "సమాజానికి రక్షణగా నిలిచి, విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన వీర పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న నిస్వార్థ సేవ వెలకట్టలేనిదని ఆయన అన్నారు. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం పోలీసుల సామాజిక బాధ్యతకు నిదర్శనం అన్నారు. రక్తదానం చేయడంలో పోలీసులు ముందుండడం ఎందరికో ఆదర్శం అని కొనియాడారు.ఈ రక్తదానం ద్వారా అనేక మంది నిరుపేదలకు, అత్యవసర వైద్యం అవసరమైన వారికి కొత్త జీవితం లభిస్తుందన్నారు . పోలీసు శాఖ ప్రజలకు మరింత చేరువ కావడానికి, వారిపై ప్రజలకు మరింత విశ్వాసం పెరగడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. పరిగి నియోజకవర్గ ప్రజల తరపున పోలీస్ అమరవీరులకు నివాళులర్పిస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పోలీస్ అధికారులను, స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలియజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి రక్తదాతలను, పోలీస్ అధికారులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ, "పోలీస్ ఫ్లాగ్ డే అనేది విధి నిర్వహణలో దేశం కోసం, ప్రజల శాంతి భద్రతల కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకునే పవిత్ర దినమన్నారు. వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ, ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రక్తదానం అనేది ప్రాణదానంతో సమానం అని గుర్తు చేశారు.ఒక వ్యక్తి ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాన్ని నిలబెడుతుందన్నారు. అత్యవసర సమయాల్లో, ప్రమాదాల్లో, వైద్య చికిత్సల్లో రక్తం అవసరం ఎంతో ఉంది. అలాంటి గొప్ప కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, అధికారులు, స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం అభినందనీయం" అని అన్నారు. పోలీస్ వ్యవస్థ నిత్యం ప్రజలకు అండగా ఉంటుందని, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొంటుందని ఎస్పీ తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ప్రశంసించి, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్ , పరిగి సబ్ డివిజన్ డీస్పీ శ్రీనివాస్ మరియు పరిగి సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి-సీపీఎం

మెదక్/ నర్సాపూర్/ అక్టోబర్22 ( సత్యమేవ జయతే న్యూస్/ ప్రతినిధి) రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అకాల వర్షాలతో తడిసి ముద్దయిందని నిడమనూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో రైతులు ఆరబోసుకున్న ధాన్యం అకాల వర్షాలకు తడిసి ఇబ్బందులు పడుతున్న రైతులను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బృందంగా వెళ్లి పరామర్శించారు. మండలంలో ఖరీఫ్ వరి కోతలు ప్రారంభం అయ్యాయని, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి ఐకెపి సెంటర్లను ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు వెంటవెంటనే చేయాలని వారు కోరారు. పంటలు కోసి కల్లం లో ఆరబెట్టుకున్న రైతాంగం అకాల వర్షాలతో తడిసి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకొని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతుల నుండి వడ్ల వ్యాపారులు తేమ పేరు తోటి తక్కువ రేటుకు దోచుకుంటున్నారని, ఐకెపి సెంటర్లు ప్రారంభించకపోవడంతో వర్షాలకు భయపడి గత్యంతరం లేక తక్కువ రేటుకు అమ్ముకుంటున్నారని, పెట్టిన పెట్టుబడులు ఏళ్లక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారన్నారు,



వెంటనే ఐకెపి సెంటర్లు ప్రారంభించకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని వారు సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కుంచం శేఖర్, వెంపటి మహేష్, కోదండ చరణ్ రాజ్, కోమండ్ల ఆంజనేయులు,శ్యామల రాజేష్, విజయమూరు పుల్లయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డిలో పూలే మార్ట్‌ను సందర్శించిన డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ముదిరాజ్




సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పూలే మార్ట్ కార్పొరేట్ కార్యాలయాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ముదిరాజ్ గారు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పూలే మార్ట్ చైర్మన్ బీరయ్య యాదవ్ గారు ఆయనకు ఘన స్వాగతం పలికి, సన్మానం చేశారు.పూలే మార్ట్ కార్యకలాపాలు, సేవా కార్యక్రమాలపై మాణిక్యం ముదిరాజ్ గారు సంతృప్తి వ్యక్తం చేశారు. సామాజిక అవగాహన, స్వయం ఉపాధి ప్రోత్సాహం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో సంస్థ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో నేటివ్ ఇండియన్స్ ఫోరం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బత్తుల విక్రమ్, గొల్ల శేఖర్, పూలే మార్ట్ కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగి, ముగింపు సందర్భంగా అతిథులతో సంస్థ ప్రతినిధులు స్మారకచిహ్నాలను అందజేశారు.

## రైలు కింద పడి యువకుడు మృతి...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా : మర్పల్లి మండల కేంద్రానికి చెందిన శ్రీకాంత్ అనే యువకుడు బుధవారం ఉదయం సమీపంలోని రైల్వే పట్టాలపై ట్రైన్ కింద పడి ఆత్మహత్య. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. గత సంవత్సరం నుంచి హైదరాబాదులో ఓ షాపులో పనిచేస్తున్న శ్రీకాంత్ దీపావళి సందర్భంగా గ్రామానికి వచ్చి ఆత్మహత్య చేసుకోవడంజరిగింది..

## విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించొద్దు : అదనపు కలెక్టర్ చంద్రయ్య



సత్యమేవ జయతే – మంచిర్యాల మంచిర్యాల : విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని అదనపు కలెక్టర్ చంద్రయ్య సిబ్బందికి సూచించారు. మండలంలోని తహసీల్ కార్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన కార్యాలయానికి వచ్చిన సమయంలో అధికారులు అందుబాటులో లేకపోవడంతో కొంచెం సేపు వేచి ఉన్న అనంతరం అధికారులు రావడంతో రికార్డులు తనిఖీ చేశారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సందర్భంగా కిష్టంపేట గ్రామానికి చెందిన ఆదివాసి కొలవార్‌కు చెందిన రైతులు అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వెంకయ్య పల్లి శివారులోని సర్వే నెంబర్ 12లో గల 34 ఎకరాల భూమిని మూడు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నామని అటవీ శాఖ అధికారులు ఆ భూమిని సాగు చేయ వద్దంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు స్పందించి తమకు పోడు పట్టాలు వచ్చేలా చొరవ తీసుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి స్థానిక అధికారులతో విచారణ చేయిస్తానన్నారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ జ్యోష్న, సిబ్బంది ఉన్నారు.

## 'ఆదివాసీల అస్తిత్వ పోరాట యోధుడు కుమ్రం భీమ్ : కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి



సత్యమేవ జయతే – హనుమకొండహనుమకొండ : ఆదివాసీల అస్తిత్వ పోరాటయోధుడు కుమ్రం భీమ్ అని కాకతీయ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్స లర్ ఆచార్య కర్నాటి ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలనా భవనం ప్రాంగణంలో కుమ్రం భీమ్ 124వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ కుమ్రం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వీసీ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూకుమ్రం భీమ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.

జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు అన్నారు. విశ్వవిద్యాలయ స్థాయిలో ఆయన పేరిట ఒక జాతీయ సదస్సు నిర్వహించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం మాట్లాడుతూ కుమ్రం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడినయోధుడు, ఆదివాసీల అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన దీపస్తంభమని కొనియాడారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఈసం నారాయణ, పాలక మండలి సభ్యులు బి.సురేష్‌లాల్, బి.రమ, సుదర్శన్, చిర్రా రాజు, సుకుమారి, ఎం.నవీన్. వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతపై యువకులకు డీఎస్పీ కొలను శివరాంరెడ్డి అభినందన



సత్యమేవ జయతే – నీలగిరి నీలగిరి : రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా, సామాజిక బాధ్యతగా రోడ్డుకు అడ్డంగా పడిపోయిన ట్రాఫిక్ బారీకేడ్లను సక్రమంగా పెట్టిన యుపకులను బుధవారం తన చాంబర్‌లో నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి అభినందించి శాలువాలతో సత్కరించారు. మంగళవారం రాత్రి నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లో గల ఎస్పీ ఆఫీసు వద్ద గాలికి అడ్డంగా పడి ఉన్న బ్యారికేడ్లను గమనించి అటుగా వెళ్తున్న యువకులు కంభంపాటి రాకేశ్, చంద్రగిరి క్రాంతికుమార్, భాషపాక శ్రవణ్ ఇతర వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా బారీకేడ్లను సరిచేసి వాటిని యథాస్థానంలో పెట్టారు. ట్రాఫిక్ పోలీస్‌కి వారు రాత్రి సమయంలో సహాయం చేయడాన్ని సీసీ టీవీ కెమెరాలో గమనించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు యువకులను డీఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి. రిటైర్డ్ అయిన ఉద్యోగుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి. స్కావెంజర్స్ డబ్బులను విడుదల చేయాలి..

### టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం.



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా : తెలంగాణ రాష్ట్రంలో గత మూడు నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు వెంటనే గ్రాటివిటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని టీఎస్ యుటిఎఫ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు గత మూడు నుంచి నాలుగు సంవత్సరాల వరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కొందరు ఆవేదనతో మరణిస్తున్నారని, కొందరు ఇండ్ల నుండి పారిపోయే పరిస్థితి ఏర్పడిందని, అదేవిధంగా సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవులు గాని, డిఏ బకాయిలు గాని జిపిఎఫ్ బకాయిలు గాని తదితర వాటన్నింటినీ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్స్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒకరి కోసం అందరం అందరికోసం ఒకరం అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఎఫ్డబ్ల్యుఎఫ్ లో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ సందర్భంగా వికారాబాద్ పట్టణంలో గల వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. వికారాబాద్ మండలంలో టి యస్ యూటిఫ్ మంచి ఆదరణ లభించిందని అన్నారు. జిల్లా కలెక్టర్ స్కావెంజర్ వేతనాలు విడుదలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వెంటనే విడుదల చేయాలి టీఎస్ యుటిఎఫ్ డిమాండ్. వికారాబాద్ జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలల పరిశుభ్రత కొరకు నియమించిన సర్వీస్ పర్సన్ల జీతాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫే జిల్లా అధ్యక్షులు సి హెచ్ వెంకట్ రత్నం డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వము ఆదేశించిన ప్రకారం 30 మంది విద్యార్థులు వరకు పాఠశాలలకు రూ .3000, 31 నుండి 100 వరకు విద్యార్థులు ఉన్న రు 6000, 100 నుండి150 వరకు విద్యార్థులు ఉన్న రు 8000,ఆపైన ఉన్నవారికి రూ. 18,000 నెలకు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశి ఆదేశించినప్పటికీ వికారాబాద్ జిల్లా కలెక్టర్ గత సంవత్సరము మూడు నెలల కు సంబంధించిన పారితోషము విడుదల చేసి ఈ సంవత్సరము మరియు గత సంవత్సరానికి సంబంధించిన నిధులు ప్రతి పాఠశాలకు 3000 చొప్పున ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు వికారాబాద్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి పాఠశాలకు పై విధంగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు తదితరులు పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ స్కావెంజర్ వేతనాలు విడుదలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వెంటనే విడుదల చేయాలి టీఎస్ యుటిఎఫ్ డిమాండ్. వికారాబాద్ జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలల పరిశుభ్రత కొరకు నియమించిన సర్వీస్ పర్సన్ల జీతాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు దౌల్తాబాద్ మండల టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ కార్యక్రమంలో నమోదులో భాగంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వము ఆదేశించిన ప్రకారం 30 మంది విద్యార్థులు వరకు పాఠశాలలకు రూ .3000, 31 నుండి 100 వరకు విద్యార్థులు ఉన్న రు 6000, 100 నుండి150 వరకు విద్యార్థులు ఉన్న రు 8000,ఆపైన ఉన్నవారికి రూ. 18,000 నెలకు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశి ఆదేశించినప్పటికీ వికారాబాద్ జిల్లా కలెక్టర్ గత సంవత్సరము మూడు నెలల కు సంబంధించిన పారితోషము విడుదల చేసి ఈ సంవత్సరము మరియు గత సంవత్సరానికి సంబంధించిన నిధులు ప్రతి పాఠశాలకు 3000 చొప్పున ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు వికారాబాద్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి పాఠశాలకు పై విధంగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, జిల్లా ఆఫీసు బేరర్స్ నీలమ్మ, బాబురావు,బసప్ప, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.రాములు, తిరుపతయ్య జిల్లా కమిటీ సభ్యులు వినోద్ కుమార్, నరేష్ మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ప్రభాకర్, మండల నాయకులు నర్సింలు పాల్గొన్నారు..

# డ్రగ్స్‌పై యుద్ధంలో ప్రజలు భాగస్వాములు కావాలి : డీఎస్పీ అబ్దుల్ రెహమాన్



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : డ్రగ్స్‌పై యుద్ధంలో ప్రజలు భాగస్వాములు కావాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపు మేరకు చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా బుధవారం చుంచుపల్లి మండలం ప్రశాంత్ నగర్ పంచాయతీలో డీఎస్పీ ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ స్కానర్ ద్వారా తనిఖీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలన్నారు. గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి బాధ్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు.ఈ తనిఖీల్లో మొత్తం 37 బైకులు, 2 ఆటోలు, 1 కారు, 20 బీర్ బాటిళ్లు, 223 క్వార్టర్ మద్యం బాటిళ్లు (మొత్తం విలువ రూ.46,190/-) స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని అరెస్ట్ చేసి కేసులు నమోదు చేశారు. అదనంగా 30 ఈ-చలాన్లు బుక్ చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈ తనిఖీల్లో టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ డి.ప్రతాప్, కరుణాకర్, వెంకటేశ్వర్లు, ఎస్ఐలు మనీషా, రమాదేవి, రాకేశ్, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# ఈ నెల 24 నుంచి 31 వరకు ఎస్ఏ-1 పరీక్షలు



సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : ప్రస్తుత విద్యా సంవత్సరం జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో సంగ్రహణాత్మక మూల్యంకనం-1 (ఎస్.ఏ) పరీక్షలు 24 నుంచి 31 వరకు జరుగుతాయని హనుమకొండ జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు (డి.సి.ఇ.బి.) చైర్మన్, జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి, డి.సి.ఇ.బి. కార్యదర్శి డాక్టర్ బి.రాంధన్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేస్తున్న ప్రతి విద్యార్థి పరీక్షలకు హాజరవుతారని, తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమంలో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డుకు ఫీజు చెల్లించిన ప్రకారం 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 56194 మంది విద్యార్థులు, 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో 14646 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, వీరిలో తెలుగు మాధ్యమంలో 200, ఇంగ్లీష్ 14097, ఉర్దూలో 349 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో తెలుగు మాధ్యమంలో 267, ఇంగ్లీష్‌లో 55766, ఉర్దూలో 161 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని వారు వివరించారు.

ప్రభుత్వం నిర్ణయించిన టైం టేబుల్‌ను అనుసరించి అన్ని యాజమాన్యాలు హనుమకొండ జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సరఫరా చేసిన ప్రశ్నాపత్రాలతోనే విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని, పరీక్షల నిబంధనలు ఉల్లంఘించినట్టయితే పరీక్షల నియామావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల విద్యాధికారుల నుంచి పరీక్షకు ఒకరోజు ముందుగా ప్రధానోపాధ్యాయులు ప్రశ్నాపత్రాలు తీసుకువెళ్లి, సీనియర్ ఉపాధ్యాయుడు జాయింట్ కస్టోడియన్‌గా ప్రశ్నాపత్రాలను పాఠశాలలో భద్రపరచాలని సూచించారు. మండల విద్యాధికారులు, ఎం.ఎన్.ఓలు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించాలని వారు కోరారు.

సత్యమేవ జయతే



## శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకుడు మారబోయి అనిల్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు - బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ ఆశీర్వచనాలు



సత్యమేవ జయతే – శేరిలింగంపల్లిశేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయి అనిల్ యాదవ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ గారు ప్రత్యేక సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అనిల్ యాదవ్ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. మునుముందు ఉన్నత స్థానాలు దక్కి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను," అని పేర్కొన్నారు.

అలాగే ఆయన సమాజ సేవా దృక్పథం, నిరుపేదల పట్ల ఉన్న దయ, సేవా తపన యువతకు ఆదర్శమని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కే. సాయన్న ముదిరాజ్, గోపి నగర్ బీసీ సంఘం అధ్యక్షులు సిరిపురం హరి కృష్ణ చారి, శ్రీనివాస్ ముదిరాజ్, మనోజ్ ముదిరాజ్, కృష్ణ గౌడ్, పద్మశాలి సంఘం వెంకటేష్, రజక సంఘం నాయకుడు కిషోర్, నాయి బ్రాహ్మణ సంఘం సాయిలు, మేదరి మహేంద్ర సంఘం కిషోర్, మైనార్టీ సంఘం యువ నాయకులు ఆసిఫ్, సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

అభిమానులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున హాజరై మారబోయి అనిల్ యాదవ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్కడ దీపావళి చాలా స్పెషల్- ఇళ్లలో దీపాలు వెలిగించరు, టపాసులు కాల్చరు- ఎందుకో తెలుసా?



అక్టోబర్ 20న దేశప్రజలు ఘనంగా దీపావళిని జరుపుకున్నారు. దేశం మొత్తం దీపాలు, రంగురంగుల లైట్లతో వెలిగిపోయింది. అయితే, హిమాచల్‌ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం, దేశ ప్రజలు దీపాల పండుగను చేసుకున్న నెల రోజుల తర్వాత దీపావళిని జరుపుకుంటారు. ఈ పండుగను పాత దీపావళి లేదా బుఢీ దీపావళి అని పిలుస్తారు. ఈ సంప్రదాయం కొన్ని శతాబ్దాలుగా కొనసాగుతోంది. ఈ క్రమంలో అక్కడ ఎందుకింత ఆలస్యంగా దీపావళిని జరుపుకుంటున్నారు? ఈ సంప్రదాయం వెనుకున్న కథ, చరిత్ర ఏంటి?సాధారణ దీపావళి చేసుకున్న నెల తర్వాత చేసుకునే దీపాల పండుగను బుఢీ దీపావళి అంటారు. ఈ దీపావళి రోజున టపాసులను పేల్చరు. కులూ, మండి, సిమ్లా, సిర్మౌర్ జిల్లాలోని అనేక ప్రాంతాలలో ఈ బుఢీ దీపావళిని చేసుకుంటారు. శతాబ్దాల క్రితం నాటి ఈ సంప్రదాయాన్ని ఇప్పటికీ ఆ ప్రాంతవాసులు కొనసాగిస్తున్నారు. దేశవ్యాప్తంగా దీపావళిని కార్తీక అమావాస్యనాడు జరుపుకుంటే, బుఢీ దీపావళిని మార్గశిర అమావాస్య రోజున జరుపుకుంటారు.

శతాబ్దాల క్రితం నాటి బుఢీ దీపావళి సంప్రదాయాన్ని ప్రజలు ఇప్పటికీ ఉత్సాహంగా పాటిస్తున్నారని స్థానికుడు శివ్‌రామ్ శర్మ తెలిపారు. "ఈ ప్రాంతంలో ఆహారం, సంపద, శ్రేయస్సు కోసం ప్రార్థించడానికి ప్రజలు బుఢీ దీపావళి నాడు అర్ధరాత్రి దీపాలను వెలిగిస్తారు. గ్రామమంతా తిరిగి ఆలయానికి తిరిగివస్తారు. అక్కడ జానపద నృత్యాలు చేస్తారు. సాధారణ దీపావళి జరిగిన ఒక నెల తర్వాత ఈ పండుగను జరుపుకుంటారు" అని శివ్‌రామ్ శర్మ పేర్కొన్నారు.సాధారణ దీపావళి సంబరాలతో పోలిస్తే బుఢీ దీపావళి వేడుకలు భిన్నంగా ఉంటాయి. బుఢీ దీపావళినాడు ప్రజలు బాణసంచాను కాల్చరు. ఇంట్లో దీపాలను వెలగించరు. అందుకు బదులుగా చెక్క జ్యోతులను వెలిగించి రాత్రంతా ఆ వెలుగులో నృత్యం చేస్తారు. బుఢీ దీపావళి పండుగను మూడు రోజులు జరుపుకుంటారు. ఆ మూడు రోజులు అతిథులకు గొప్ప ఆతిథ్యాన్ని ఇస్తారు. తమ ప్రాంతంలోని ప్రసిద్ధ సంప్రదాయ వంటకాలను అతిథులకు వడ్డిస్తారు.బుఢీ దీపావళి వేడుకల వెనుక చాలా పురాణ, జానపథ కథలు ఉన్నాయని సాహిత్యకారుడు డాక్టర్ సూరత్ ఠాకుర్ తెలిపారు. "బుఢీ దీపావళి వేడుక వెనుక అనేక నమ్మకాలు ఉన్నాయి. అందులో వృత్రాసురుడు అనే రాక్షసుడు దేవతల రాజు ఇంద్రుడి మధ్య జరిగిన యుద్ధానికి సంబంధించినది కథ ఒకటి. వృత్రాసురుడిని చంపడానికి దధీచి అనే ముని తన ఎముకలను ఇంద్రుడికి దానం చేశాడు. ఇదే వజ్రాయుధం. ఇంద్రుడి ఆ వజ్రాయుధంతో రాక్షసుడిని వధించాడు. ఈ సందర్భాన్ని జ్ఞాపకం చేసుకోవడానికి ఈ ప్రాంతాలలో బుఢీ దీపావళిని జరుపుకుంటారు. అలాగే రాముడు లంకపై విజయం సాధించి అయోధ్యకు చేరుకున్న వార్త ఈ ప్రాంతానికి ఆలస్యంగా చేరిందని, అందుకే ఇక్కడ దీపావళి వేడుకలు నెల రోజులు ఆలస్యంగా జరుగుతాయని ప్రజలు నమ్ముతారు" అని సూరత్ ఠాకుర్ చెప్పారు.కులూ, మండీ జిల్లాలో బుఢీ దీపావళిని జరుపుకుంటారు. ఈ సందర్భంగా అక్కడి దేవాలయాల్లో పూజలు చేస్తారు. దేవదారు కలపతో చేసిన జ్యోతులను వెలిగించి, డ్రమ్స్ వాయిస్తూ నృత్యం చేస్తారని నిర్మండ్ గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ రవి శర్మ తెలిపారు. "పాత దీపావళి పండుగ సందర్భంగా, రాత్రంతా దివిటీలను వెలిగించి నృత్యం చేస్తారు. రామాయణం, మహాభారతం సహా మరిన్ని నాటకాలను రాత్రంతా ప్రదర్శిస్తారు. వివిధ రకాల స్థానిక వంటకాలను సంతలలో తయారు చేస్తారు" అని రవి శర్మ స్పష్టం చేశారు.కులూ జిల్లాలోని నిర్మండ్ కొండ కాశీగా ప్రసిద్ధి చెందింది. పరశురాముడు ఈ ప్రదేశాన్ని స్థాపించాడని చెబుతారు. పౌరాణిక కథల ప్రకారం, పరశురాముడు తన శిష్యులతో కలిసి నిర్మండ్ కొండ వైపునకు ప్రయాణిస్తున్నాడు.

## కార్మికులకు అన్యాయం.. సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి : ఏ మల్లేశం

సత్యమేవ జయతే – నర్సాపూర్

నర్సాపూర్ : కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం విమర్శించారు. బుధవారం నర్సాపూర్ మండల కేంద్రంలో సీఐటీయూ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏ మల్లేశం మాట్లాడుతూ.. డిసెంబర్ 7-9వ తేదిలలో మెదక్ లో జరిగే సీఐటీయూ 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మికులకు అన్యాయం చేసిందని, కార్మికులకు కనీస వేతనం రూ.28000 అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్, కనీస సౌకర్యాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమయిందని తెలిపారు. ఈ మహాసభల




విజయవంతానికి కార్మికులు, కర్షకులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు, జిల్లా నాయకులు ఆసిఫ్, నాయకులు చంద్రయ్య, నర్సింహులు, లక్ష్మయ్య, అనిల్, శంకరయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరితిత్తులు దెబ్బతిన్న వ్యక్తికి ఎక్మోతో పునర్జన్మ నిచ్చిన మెడికవర్ వైద్యులు

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : తీవ్ర నిమోనియాతో ప్రాణాపాయ స్థితికి చేరుకున్న వ్యక్తికి హైటెక్స్ సిటీ మెడికవర్ హాస్పిటల్ వైద్యులు ఎక్మో (ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్) ద్వారా పునర్జన్మను అందించారు. చికిత్సకు సంబంధించిన వివరాలను బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైద్యులు వెల్లడించారు.

40 ఏండ్ల వ్యక్తికి సాధారణ జ్వరం, దగ్గుతో మొదలైన సమస్య తీవ్ర న్యుమోనియా గా మారింది. ఊపిరితిత్తులు పూర్తిగా పని చేయడం మానేయగా, వెంటిలేటర్‌పై ఉన్న స్థితిలో హాస్పిటల్‌చేరిన రోగిని పూర్తిగా పరీక్షించిన అనంతరం అతనికి ఎక్మోను ప్రారంభించాలని నిర్ణయించుకున్నామని వివరించారు. దీని ద్వారా గుండె, ఊపిరితిత్తుల పని తీరు మెరుగుచేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఎక్మో కొనసాగుతున్న సమయంలోనే బ్యాక్టీరియాను గుర్తించడానికి బ్రాంకోస్కోపి నిర్వహించి ఎప్పటికప్పుడు యాంటీబయాటిక్స్‌ను అందించామని వెల్లడించారు.



కొద్దిరోజుల్లోనే రోగి కోలుకోవడంతో ఎక్మో , వెంటిలేటర్లను తొలగించామని చెప్పారు. ప్రస్తుతం రోగి కోలుకోవడంతో పాటు తనంతట తాను ఊపిరితీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఘనశ్యాం, ఏ రఘుకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పా సొసైటీ లో అనుమానాస్పద అక్రమ నిర్మాణాలు: నివాసులు GHMC పర్యవేక్షణపై ప్రశ్నలు









### - టౌన్ ప్లానింగ్ విభాగం వ్యవహారాలపై సొసైటీ నివాసుల ఆందోళన

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : మేగా హిల్స్ అయ్యప్పా సొసైటీలోని ప్లాట్ నామ్. 1094, రోడ్ నామ్. 54 ప్రాంతంలో జరుగుతున్న అనుమానాస్పద అక్రమ నిర్మాణాలపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివాసులుస్తున్నారట, పునరావృత ఫిర్యాదులు వచ్చినా, జీహెచ్చంసి (గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్) టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం లేదా కొంతసేపు మినహాయింపులు ఇవ్వడం వల్ల నిర్మాణాలు నిరవధికంగా జరుగుతున్నట్టు అనుమానం వ్యక్తం చేశారు.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ప్రాంతంలో అనుమతి లేకుండా అనేక భవనాలు నిర్మించబడుతున్నాయి. ఇది భద్రతా సమస్యలు, డ్రెయినేజ్ సమస్యలు, ట్రాఫిక్ జామ్స్ వంటి సమస్యలకు దారితీస్తోందని, GHMC ఆదాయం పరంగా కూడా నష్టం కలిగిందని వారు అభిప్రాయపడుతున్నారు.

ఒక ఆగ్రహ భరిస్తున్న నివాసి పేర్కొన్నారు:

"ఈ నిర్మాణాలు అన్ని నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయి. అయినా మునిసిపల్ సిబ్బంది దృష్టి పెట్టడం లేదు. %బాజూ% వ్యక్తిగత లాభాల కోసం ఈ ఉల్లంఘనలకు అనుమతి ఇస్తున్నారేమో అనిపిస్తోంది."

నగర అభివృద్ధి కార్యకర్తలు ఈ సమస్య హైదరాబాదులో నగర ప్రణాళికా వ్యవస్థలో వ్యాప్తి చెందిన అవినీతిని ప్రతిబింబిస్తోంది అని, వెంటనే డిపార్ట్మెంటల్ విచారణ జరిపి, ప్రస్తుత టౌన్ ప్లానింగ్ ACP ను బాధ్యతాయుతంగా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

జీహెచ్చంసి అధికారుల ప్రకారం, ఏవైనా అంతరాయం కనుగొనబడినట్లయితే తగిన దచర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ ఘటన, నిర్మాణ నియంత్రణల యొక్క కచ్చిత అమలు, మునిసిపల్ పర్యవేక్షణలో పారదర్శకత, మరియు సిటీ అభివృద్ధి అధికారుల పబ్లిక్ అకౌంటబిలిటీ అవసరాన్ని ప్రస్తావిస్తోంది.

## మా నాన్న రాజకీయ జీవితం ముగిసినట్లే- సిద్ధరామయ్య కుమారుడు సంచలన వ్యాఖ్యలు!

: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై రాజకీయ వేడి కొనసాగుతోన్న వేళ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. తన తండ్రి రాజకీయ జీవితం చివరి దశలో ఉందని బాంబు పేల్చారు. అంతేకాకుండా కర్ణాటకలో కాంగ్రెస్ నాయకత్వాన్ని నడిపించేందుకు సతీశ్ ఝుర్కిహోళి అర్హుడంటూ సీఎం మార్పుపై సంకేతాలు ఇచ్చారు. బెళగావి జిల్లాలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న యతీంద్ర సిద్ధరామయ్య, ఈ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఇది కాస్తా తీవ్ర చర్చనీయాంశంగా మారింది."రాజకీయాల్లో మా నాన్న చివరి దశలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బలమైన, ప్రగతిశీల భావజాలం ఉన్న నాయకుడు ఆయనకు కావాలి. అలాంటి నాయకుడికి సిద్ధరామయ్య మార్గదర్శిగా ఉంటారు కూడా. సతీశ్ ఝుర్కిహోళికి ఆ లక్షణాలు ఉన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని నడిపించేందుకు ఆయన సరైన వ్యక్తి. పెద్ద బాధ్యతలు అందుకునేందుకు సిద్ధంగా ఉండండి."

– యతీంద్ర, సిద్ధరామయ్య కుమారుడుమరోవైపు యతీంద్ర వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పును ఉద్దేశించే ఆయన ఇలా మాట్లాడి ఉంటారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే సిద్ధరామయ్య తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ పగ్గాలు చేపడుతారనే ప్రచారం వేళ సతీశ్ పేరు తెరపైకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలపై సిద్ధరామయ్య గానీ, కాంగ్రెస్ పార్టీ గానీ ఇంకా స్పందించలేదు.రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠంలో మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటినుంచి ప్రచారం సాగుతోంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా దాన్నే నమ్ముతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల పలువురు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు బహిరంగంగానే దీనిపై వ్యాఖ్యలు చేయడంతో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ప్రస్తుత సీఎం సిద్ధరామయ్య చెబుతున్నారు. 2023 ఎన్నికల తర్వాత నాకు రెండోసారి ముఖ్యమంత్రి పదవి దక్కదని అంచనా వేశారని, కానీ నేనే సీఎం అయ్యానని తెలిపారు. రానున్న రెండున్నరేళ్లకు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని, ఇందులో ఎవరికీ సందేహం అవసరం లేదని తేల్చి చెప్పారు. నాయకత్వ మార్పు, మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానమే తుది నిర్ణయం తీసుకుంటుందని సిద్ధరామయ్య వెల్లడించారు.

మరోవైపు తన చేతుల్లో ఏమీ లేదని, కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందని డీకే శివకుమార్ అంటున్నారు. తనకేం తొందరలేదని, తన తలరాత ఏంటో తనకు తెలుసునని చెప్పారు. ముఖ్యమంత్రి పదవికి సంబంధించి తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని క్లారిటీ ఇచ్చారు. ఈ క్రమంలోనే సీఎం మార్పుపై ఇప్పటికీ పలు ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నాయి. అయితే సిద్ధరామయ్యను గద్దె దించితే పార్టీ రెండుగా చీలిపోతుందని అధిష్ఠానం భయపడుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# దయాపరుడు

విక్రమార్క చక్రవర్తి అనంతరం ఆయన కుమారుడు కీర్తికేతుడు రాజ్యానికి వచ్చాడు. తండ్రిలా కాకుండా దయాహీనుడై ప్రజలపై ఎన్నో పన్నులు విధించాడు. తన కొడుకైన విజయ భాస్కరుడు పేదలకు దానధర్మాలు చేయడం తట్టుకోలేక కొడుకుతోపాటు భార్యకు కూడా మరణశిక్ష విధించాడు కీర్తికేతుడు. అదృష్టవశాత్తూ మరణం నుంచి తప్పించుకున్న విజయభాస్కరుడు.. దొంగలు ఓ ఆడపిల్లను కాళికాదేవికి బలివ్వడానికి తీసుకురావడం చూశాడు. వెంటనే, ఆ విగ్రహాన్ని నరికేయడానికి కత్తి ఎత్తాడు. "మాతా! నువ్వు మూడులోకాలకూ పూజ్యురాలవు. అటువంటి నిన్ను నేను రక్షించడమేమిటి? నువ్వే మమ్మల్ని చల్లగా చూడాలి. ఇకనుంచి బలులు స్వీకరించనని మాటిచ్చావు. నాకంతే చాలు" అంటూ అమ్మవారికి నమస్కరించాడు విజయభాస్కరుడు. పక్కనే కట్టిపడేసి ఉన్న అమ్మాయిని తీసుకుని అక్కడినుంచి బయటికి వచ్చేశాడు. కొడుకు తీసుకువచ్చిన అమ్మాయితో అనునయంగా మాట్లాడి వివరాలు రాబట్టింది మహారాణి చారుమతీదేవి. ఆ అమ్మాయి పేరు కలభాషిణి. చంద్రగుప్త మహారాజు కూతురు. వాళ్లది చంద్రప్రస్థ నగరం అని తెలుసుకుని, ఆమెను తన తల్లిదండ్రులకు అప్పగించాలనే సంకల్పంతో.. తల్లీ కొడుకులిద్దరూ చంద్రప్రస్థానికి బయల్దేరారు. కొద్దిరోజుల ప్రయాణం తరువాత ఒకనాటి సాయంత్రం వేళకు నగరానికి కొద్దిదూరంలోని ఒక గ్రామానికి చేరుకున్నారు.



అక్కడ ఒక నిరుపేద బ్రాహ్మణుని ఇంట్లో ఆ రాత్రికి వాళ్లు ముగ్గురూ బస చేశారు. భోజనాలయ్యాక మాటలమధ్యలో ఆ బ్రాహ్మణ దంపతుల దీనగాథ విని, విజయభాస్కరుడు నిలువునా కరిగిపోయాడు. కానీ, వాళ్లకు ఎలా సాయం చేయాలో తోచలేదు.

మరునాడు వీధి అరుగుమీద కూర్చుని ఉండగా విజయభాస్కరునికి ఒక దండోరా వినిపించింది.

"అందరూ వినండహెూ.. పదిరోజుల కిందట కోటలో దొంగలు పడ్డారు. సొమ్ముతోపాటు యువరాణి వారిని కూడా ఎత్తుకుపోయారు. యువరాణిని తెచ్చి అప్పగించిన వారికి అర్ధరాజ్యంతోపాటుగా, ఆమెనిచ్చి పెళ్లి చేస్తామని రాజుగారు ప్రకటించారహెూ!"..

అది విన్న విజయభాస్కరుడు ఓ నిర్ణయానికి వచ్చి.. "చాటింపు విన్నారు కదా! ఆ అమ్మాయే యువరాణి కలభాషిణి. ఆమెను తీసుకువెళ్లి రాజుగారికి అప్పగించమని మీ అబ్బాయితో చెప్పండి. మీకు అర్ధరాజ్యం దక్కుతుంది. మీ దారిద్ర్యం తొలగిపోతుంది" అన్నాడు విజయభాస్కరుడు.. ఆ ఇంటి యజమానితో.అతడి మంచిమనసుకు తన కృతజ్ఞత ఎలా చెప్పాలో తెలియక రెండు చేతులూ జోడించాడు బ్రాహ్మణుడు. తన కుమారుడైన నిగమశర్మను పిలిచి, సంగతి సందర్భాలు వివరించి చెప్పాడు. విజయభాస్కరుడు ఇచ్చిన కత్తిని చేతబట్టుకుని, యువరాణిని తీసుకుని కోటకు వెళ్లాడు నిగమశర్మ.

మహారాజుకు యువరాణిని అప్పగించాడు. ఆయన ఆనందం పట్టలేక నిగమశర్మను కౌగిలించుకుని..

"అయ్యా! మీరెవరు? మా అమ్మాయిని మీరెక్కడ చూశారు?! దొంగలేమయ్యారు?! వాళ్లు దోచుకున్న సొమ్ములు దొరికాయా?" అని ప్రశ్నించాడు."మహారాజా! మాది ఈ పట్టణమే! ఇటీవల నేను ఉత్తరదేశ యాత్రలు చేసి, అడవి మార్గం నుంచి తిరిగి వస్తున్నాను. ఓ పదిమంది దొంగలు ఈ అమ్మాయిని ఎత్తుకుని వెళుతుంటే నా కత్తితో ఎదిరించాను. దెబ్బకు వాళ్లు పారిపోయారు" అని సమాధానం ఇచ్చాడు నిగమశర్మ.

"బ్రాహ్మణుల్లా ఉన్నారు. మీకు సాము చేయడం తెలుసా? కదురు తిప్పగలరా?!" అడిగాడు మహారాజు.

"జంధ్యాలు వడుకుతాను కనుక, కదురు తిప్పగలను. సాము గరిడీలు తెలియవు" అని అమాయకంగా చెప్పాడు నిగమశర్మ.

అతడివంక జాలిగా చూసి.. "జంధ్యాలు వడికే కదురు కాదు స్వామీ! కత్తితో కదురు తిప్పగలరా!? ఏదీ ఆ కత్తి ఓసారిలా ఇవ్వండి" అని అడిగి తీసుకున్నాడు చంద్రగుప్తుడు.

దానిపై 'విక్రమార్క చక్రవర్తి' అన్న పేరు చూసిన తరువాత, ఏదో మోసం జరుగుతున్నదనే అనుమానం అతనిలో బలపడింది. ఆలోచనలో పడ్డాడు.

ఇంతలో నిగమశర్మ కొద్దిగా హడావుడి చేస్తూ.. "మీ కుమార్తెను తెచ్చి ఇచ్చినవారికి అర్ధరాజ్యం, ఆమెనిచ్చి వివాహం జరిపిస్తామన్నారు. తొందరగా పెళ్లి ముహూర్తం పెట్టించండి" అన్నాడు దర్పంగా.

మహారాజు అతడి తీరుకు చిరాకుపడ్డాడు.

"ప్రస్తుతానికి ఈ వెయ్యి వరహాలూ పట్టుకుపో! పెళ్లి సంగతి తరువాత చూద్దాం" అని అతణ్ని పంపించి వేశాడు. కుమార్తె వద్దకు వెళ్లి..

"నిన్ను కాపాడిన వాళ్లెవరమ్మా? ఇప్పుడు వచ్చిన అబ్బాయేనా?!" అని ఆరా తీశాడు."కాదు నాన్నగారూ!" అంటూ ఆమె జరిగినదంతా పూసగుచ్చినట్లు వివరించింది.వెంటనే సైన్యాన్ని వెంటబెట్టుకుని నిగమశర్మ ఇంటికి వెళ్లాడు చంద్రగుప్తుడు. అక్కడ విజయభాస్కరుణ్ని చూస్తూనే.. 'నా కూతురు చెప్పిన వీరుడు ఇతడే అయి ఉంటాడు' అని ఊహించగలిగాడు. కానీ, నిగమశర్మ కుటుంబానికి సాయం చేయాలని తీర్మానించుకున్నందువల్ల, విజయ భాస్కరుడు తన ఉనికిని దాచిపెట్టాడు.తానో బాటసారిని మాత్రమేనని చెప్పాడు. చేసేది లేక చంద్రగుప్తుడు తిరిగి వెళ్లిపోయాడు. విజయభాస్కరుడు వెంటనే తల్లిని తీసుకుని అక్కడినుంచి నిష్క్రమించాడు.కొన్నిరోజుల ప్రయాణం తరువాత చిత్రకూటమనే అగ్రహారానికి చేరుకున్నాడు. అక్కడ ధనవంతుల ఇళ్లన్నీ విడిచిపెట్టి ఒకానొక పేదగృహాన్ని ఎంపిక చేసుకున్నాడు. గుమ్మం ముందు నిలబడి ఇంట్లో వారిని పిలిచాడు.

యజమానురాలు బయటికి వచ్చింది.

"అమ్మా! మేము పరదేశీయులం. ఈమె మా తల్లి. చాలాదూరం నడిచి రావడం వల్ల అలిసిపోయింది. ఈ పూటకు మీ ఇంట్లో ఆతిథ్యం ఇవ్వగలరా?" అని అడిగాడు విజయభాస్కరుడు.

అందుకామె.. "ఎంతమాట.. రండినాయనా!" అని ఆహ్వానించింది.

చారుమతి లోపలికి వెళ్లింది. విజయభాస్కరుడు స్నానానికి బయల్దేరుతుండగా.. ఆ ఇల్లాలు తన ఆఖరు కొడుకైన గుణసాగరుడిని తోడు పంపించింది. స్నానం చేస్తున్నంతసేపూ గుణసాగరుడు చెప్పిన మాటల్లో విజయ భాస్కరునికి కొన్ని సంగతులు తెలిశాయి.

ఒకప్పుడు విక్రమార్క మహారాజు దేశాటన చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఒక విప్రుని ఇంట్లో బసచేశాడు. ఆయన చేసిన ఉపచారాలకు సంతోషించి, ఈ అగ్రహారాన్ని రాసిచ్చాడు. క్రమంగా అగ్రహారం పెరిగి పెద్దదైంది. ఇక్కడివారంతా మహాపండితులు, ధనవంతులయ్యారు. ఒక్క గుణసాగరుని కుటుంబమే ఆర్థికంగా వెనుకబడింది. అతనికి ఏడుగురు అన్నలున్నారు. వారంతా కొద్దోగొప్పో చదువుకున్నారు. సంపాదన కోసం దేశాటన చేస్తున్నారు. ఇతనికి మాత్రం చదువు అబ్బలేదు.. ఇంతవరకూ విషయాలన్నీ చెప్పిన తరువాత.. "అన్నా! నన్నూ మీతోపాటు రానివ్వండి. ఏదో పని చేసుకుని బతుకుతాను" అని కోరాడు గుణసాగరుడు.

ఆ మాటలు విని విజయభాస్కరునికి చాలా జాలివేసింది. కానీ, తనకే ఏ దిక్కూ లేనప్పుడు మరొకరిని ఎలా పోషించగలడు?! అందుకనే మిన్నకుండిపోయాడు. భోజనాదికాలు పూర్తయిన చాలాసేపటికి ఆ ఇంటి యజమాని దేవభట్టు వచ్చాడు. ఆయన్ని చూస్తూనే..

"ఇంత ఆలస్యం చేశారేం?!" అని అడిగిది భార్య.

అందుకు దేవభట్టు.. "ఈవేళ ఒక విశేషం చూశాను. నేను రాజవీధిలో ఒక అంగడిలో కూర్చుని ఉండగా భటులు కొందరు ఒక బంగారు విగ్రహాన్ని బండిపై పెట్టి చాటింపు వేసుకుంటూ తీసుకువెళ్లారు. ఆ వింత పూర్తిగా చూసి వచ్చేసరికి ఆలస్యం అయింది" అని ఆగాడు దేవభట్టు. "బంగారు విగ్రహాన్ని ఊరేగిస్తూ చాటింపు వేశారా.. ఏమని?!" ఆసక్తికొద్దీ అడిగింది ఇల్లాలు. అందుకు దేవశర్మ.. "ఆ సంగతి చెప్పాలంటే నీకు మొదటినుంచి కథంతా వివరంగా చెప్పాలి" అంటూ చెప్పడం మొదలు పెట్టాడు. అక్కడికి కొద్దిదూరంలో రత్నకూటమనే నగరం ఉంది. దానిని చంద్రావలోకుడనే రాజు పాలిస్తున్నాడు. ఆయనకు అనేకమంది భార్యలున్నారు. కానీ, వాళ్లలో ఏ ఒక్కరూ ఆయన మనసును గెలుచుకోలేదు. దాంతో చింతాక్రాంతుడై ఉన్న రాజు ఒకరోజు వేటకు వెళ్లారు. అడవి పందిని వేటాడుతూ దారితప్పి తన సైన్యం నుంచి దూరంగా విడిపోయాడు. ఆ కారడవిలో ఒక సుందర తటాకం ఒడ్డున వనకన్యలాంటి ఒక సుందరీమణిని చూశాడు. ఆమె దేవలోక అప్సరస అయిన మేనక కూతురు. పేరు ఇందీవరప్రభ. ఆమెను చూడగానే చంద్రావలోకుడు ప్రేమలో పడ్డాడు. కానీ, ఆమె అభ్యంతరం చెప్పింది. తన పెంపుడు తండ్రి అయిన దేవవ్రతుని అనుమతి లేనిదే పెళ్లాడలేనని చెప్పింది. అప్పుడు చంద్రావలోకుడు ఆ సిద్ధుణ్ని వెతుక్కుంటూ వెళ్లాడు. రాజులోని వినయగుణాన్ని చూసి, సిద్ధుడు మెచ్చుకున్నాడు."రాజా! క్షత్రియులకు ఆయుధం పట్టడం ధర్మమే! కానీ వాటితో మూగజీవాలను హింసించకూడదు. ఇకనుంచి వేటాడటాన్ని విడిచిపెట్టు" అన్నాడు సిద్ధుడు.రాజు అందుకు అంగీకరించాడు. సిద్ధుడు ఏం కావాలో కోరుకోమనగా, ఇందీవర ప్రభను కోరుకున్నాడు రాజు. అలా వాళ్లిద్దరికీ పాణిగ్రహణం జరిగింది. కొత్తభార్యతో కలిసి రాజధానికి తిరిగివస్తూ చంద్రావలోకుడు అడవిమార్గంలోని ఓ మర్రిచెట్టుకింద తన తొలిరేయిని గడిపాడు. ఆ మర్రిచెట్టు జ్వాలాముఖుడనే బ్రహ్మరాక్షసుడిది. రాత్రంతా ఎక్కడెక్కడో సంచరించి, తెల్లవారబోతున్నదనగా తన నివాసానికి చేరుకున్న జ్వాలాముఖుడు.. ఆ జంటను చూసి ఆగ్రహోదగ్రుడయ్యాడు. "ఎవడురా నువ్వు? నా చెట్టుకిందికి రావడానికి దేవతలు సైతం భయపడతారు. అటువంటి చోటికి నువ్వు రావడమే కాకుండా, స్త్రీతో రమించి నా ప్రదేశాన్ని అపవిత్రం చేశావు. ఇప్పుడే నిన్ను కబళిస్తాను" అని హుంకరిస్తూ ముందుకు రాబోయాడు.చంద్రావలోకుడు గజగజ వణుకుతూ.. "మహాత్మా! నీ ఇంటికి అతిథులుగా వచ్చినవారిని నువ్వే భక్షించడం ధర్మం కాదు. నేను నీ శరణుజొచ్చుతున్నాను. నన్ను రక్షించు" అని వేడుకున్నాడు.దాంతో బ్రహ్మరాక్షసుడి మనసు కరిగింది. "సరే.. నిన్ను విడిచిపెట్టేస్తాను. కానీ, ఒక పక్షం రోజులలోపు నాకో పదహారేళ్ల బ్రాహ్మణ కుమారుణ్ని బలిగా సమర్పించాలి. అతడి కాళ్లను తల్లి, చేతులను తండ్రి పట్టుకుని ఉండగా నువ్వు నీ కత్తితో తల నరికి నాకు రక్తతర్పణం చేయాలి. చెప్పిన గడువు లోపల ఈ షరతు పూర్తి చేయలేకపోయావో ఎక్కడ దాక్కున్నా నిన్ను పట్టి నీ రక్తం పీల్చి తీరుతాను" అని హెచ్చరించాడు.చంద్రావలోకుడు బతుకుజీవుడా అనుకుంటూ రాజధానికి తిరిగి వచ్చాడు. జరిగింది మంత్రులకు చెప్పాడు. "నా ప్రాణాలకోసం వేరొకరిని బలిపెట్టడమా?! అయినా కన్నకొడుకుని చంపుతుంటే దగ్గరుండి సహకరించే కఠినాత్ములు ఎక్కడైనా ఉంటారా?!" అన్నాడు చంద్రావలోకుడు విచారంగా.అందుకు మంత్రులు బాగా ఆలోచించి అతనికో ఉపాయం చెప్పారు. దానిప్రకారం చంద్రావలోకుని ఎత్తుకు సరిపడే బంగారు విగ్రహాన్ని పోతపోయించారు. దాని చేతిలో ఒక దానపత్రాన్ని ఉంచారు.'బ్రహ్మరాక్షసునికి ఎవరైతే తమ కుమారుణ్ని బలివ్వడానికి సహకరిస్తారో, వారికి ఆ బంగారు విగ్రహం కానుకగా ఇవ్వబడుతుంది' అని అందులో రాసి ఉంచారు.అని కథంతా చెప్పిన తరువాత.. "ఈవేళ ఆ విగ్రహం మన ఊరు వచ్చింది. దాన్ని చూస్తే నాకో మంచి ఊహ తోచింది. మనింట్లో పనికిమాలిన వాడొకడున్నాడు కదా! వాణ్ని బలిచ్చి, బంగారు విగ్రహం పొందితే మన దరిద్రం అంతా వదిలిపోతుంది" అన్నాడు దేవభట్టు.

"ఎవరా పనికిమాలినవాడు?!" అని అడిగిందామె.

"ఇంకెవరూ.. గుణసాగరుడే!" అన్నాడు దేవభట్టు.

ఆ మాట వింటూనే అరుగుమీద విజయభాస్కరునితోపాటు కూర్చుని అంతసేపూ తల్లిదండ్రుల మాటలు వింటున్న గుణసాగరుని గుండెలు అదిరిపోయాయి.

## శెంబు లింగాన్ని శెంబు ఏదిరా అని అడిగితే దాచిపెట్టిన బంగారాన్ని దొంగోళ్లకు సూపెట్టిండు



ఎన్కట ఒక ఊర్లె శెంబులింగం అనే ఎడ్డోడు ఉంటుండె. ఆనికేం దెల్వది. అంత పిసపిస.. నసనస. ఊర్లె అందరికి ఆడు టైంపాస్. ఈళ్ల ఊరు అడివికి పక్కన్నే ఉంటుండె.

ఎప్పటికి దొంగల భయం ఉంటుండె. అట్లనే ఒకపారి బందిపోటోల్లు ఊరు మీద వడుతండ్లని మత్లావు దెలిశింది. ఊరోల్లంత ఆల్లతాన ఉన్న బంగారం, నగలు, నాణాలు అన్ని ముల్లెలు గట్టి సావిడి కాడున్న గడ్డివాము కింద పొక్క దవ్వి అండ్ల దాశివెట్టిండ్లు. ఓనాడు రాత్రి అనుకున్నట్టె దొంగల గుంపచ్చి ఊరుమీద వడ్డది. ఇల్లిల్లు దేవులాడిండ్లు. ఏద్దొరికితె అది ముల్లె గట్టుకున్నరు.

ఎవ్వల దగ్గర ఎండి బంగారం గనవడకుంటె.. ముచ్చట ముందే దెలిశిందేమోనని ఒక్కొక్కన్ని గొట్టుకుంట అడుగవట్టిండ్లు.

శెంబులింగం దగ్గరికి రాంగనే ఆడెట్లనో అనిపిచ్చిండు. ఆని పిసపిస సూపులు, బట్టలు జూశి జరంత గమ్మతి జేద్దామని.. "నీ పేరేంది?" అంట అడిగిండొకడు. ఎంటనే.. "శెంబులింగం" అంట గట్టిగ జెప్పిండు.. ఇనంగనే అందరు పుసుక్కున నవ్విండ్లు. ఇంకింత మజాక్ జేద్దామని ఇంకోడు.. "శెంబులింగం.. గిలాసలింగం ఏందిరా?! నువ్వు శెంబులింగమైతే మరి నీ శెంబు ఏదిరా?" అంట అడిగిండు.

పేరువెట్టి 'శెంబు.. గింబు' అనంగనే మనోనికి మస్తు రేషమచ్చింది. ఎంటనే.. "నా శెంబా..! అందరు ఆల్ల బంగారం ఏడ దాశిపెట్టిండ్లో నేను గూడ నా శెంబును ఆన్నే దాశివెట్టిన" అంట జెప్పిండు. అసలు ముచ్చట ఎరుకయ్యేటాలకు, దొంగలు గడ్డివామి కింద దాశివెట్టిన ముల్లేమూటా అంత సదుర్కవోయిండ్లు. ఊరోల్లంత నెత్తినోరు గొట్టుకుంట.. "ఓరి పిసోడా! నువ్వు జెయ్యవట్టే మా ముల్లెలన్ని వోయినయ్" అంట తిట్టవట్టిండ్లు. మనోడు తక్వ తిన్నడా.. "మీ ముల్లెలే వేయినట్టు ఏడుత్తాండ్లు.. నా శెంబు గూడ వోయింది" అంట లబోదిబోమన్నడు.

## బాబోయ్.. బొంబాయి టైలర్!



మా పాతింటి నుంచి ఊరి పెద్ద చెరువుకు వెళ్లే దారిలో వరమ్మ ఇల్లు ఉండేది. వరమ్మ నడివయసు దాటిన ఇల్లాలు. ఎవరి కులం ఏమిటో తెలుసుకోవాలన్న ఆసక్తీ, తెలుసుకునేనైపుణ్యమూ మాకు అప్పటికీ, ఇప్పటికీ లేవు.

అప్పట్లో ఎవరినైనా కులం పేరుతోనే గుర్తించేవారు, పిలిచేవారు. అదికూడా వాళ్ల వృత్తిని బట్టే ఉండేదనుకుంటా. ఉదాహరణకు అవుసలోళ్లు, శాలోళ్లు, చాకలోళ్లు, కుమ్మరోళ్లు, కమ్మరోళ్లు, వడ్లోళ్లు, కోమట్లు, బామండ్లు.. ఇలా బాహాటంగానే మాట్లాడుకునేవారు. మా ఇంటికి కూడా.. 'గా కర్ణాల ఇంటికి బొయ్యి కల్యమాకు అడుక్కరాపో!' అనో.. 'సల్ల పొయ్యిమను పో!' అనో తమ పిల్లల్ని పంపేవారు. ఆ విధంగానే వరమ్మను ఎప్పుడూ మేర వరమ్మ అనేవాళ్లందరూ. వరమ్మ వాళ్లింట్లో ఓ పాత కుట్టుమిషిన్ ఉండేది. దాని ముందు ఓ చెక్క స్టూల్ మీద కూర్చుని బట్టలు కుడుతూ ఉండేది. పాత తెలుపు – నలుపు సినిమాల్లో తల్లులందరూ అలా కుట్టుమిషిన్లు తొక్కి.. బట్టలు కుట్టి.. తమ కొడుకుల్ని డాక్టర్ లేదా ఐఏఎస్ చదివించడమూ, కూతుళ్ల పెళ్లి చేయడమూ చూశాను. కొన్నిసార్లయితే చెట్టంత కొడుకు వచ్చి.. 'అమ్మా! నేను బియ్యే ప్యాసయ్యానమ్మా!' అని తల్లి నోట్లో స్వీట్ పెట్టబోతుంటే ఆ తల్లి వద్దని గుక్కెడు రక్తం కక్కుకుని చనిపోవడం.. 'ఎంత పని చేశావమ్మా!' అంటూ ఆ కొడుకు నోట్లో పిడికిలి కుక్కుకుని ఏడవడం కూడా చూశాను. ఆ చివరి విషయం నాకు నచ్చకపోయినా.. కుట్టుమిషిన్ అంటే నాకు చాలా క్రేజ్, గౌరవం ఉండేవి. అంత గొప్పదైన ఆ మిషిన్ ఎప్పుడైనా ఓసారి తొక్కాలని అనుకునేదాన్ని. కానీ, ఆ అవకాశం దొరికేది కాదు. మా నానమ్మ ఏ టైలర్‌నీ మెచ్చేది కాదు. ఎవరు కుట్టినా ఆ బ్లౌజ్‌కి రిపేర్ ఉండాల్సిందే! కొన్నిసార్లు తనే మళ్లీ రిపేర్ చేసుకునేది. లేకపోతే వరమ్మకు ఇచ్చేది. అలా ఇచ్చినవి తీసుకురమ్మని మమ్మల్ని పంపేది.

అదేమిటో గానీ మేము ఎప్పుడు వరమ్మ ఇంటికి వెళ్లినా.. ఆ మిషిన్ రిపేర్‌లోనే ఉండేది. బెల్ట్ తెగిపోవడమో, బాబిన్‌లో దారం చిక్కుపడటమో లేదా మిషన్ హార్డ్‌గా తిరుగుతున్నదని నూనె వేసి ఉంచడమో.. జరిగేది.

"బిడ్డా! మీరెందుకు ఒచ్చిన్రు? నేను తీస్కొచ్చి ఇస్త తియ్యి" అనేది వరమ్మ.. ఒక కంటి అద్దంలోంచి చూస్తూ. ఆ రోజుల్లో దారిద్ర్యం ఏ స్థాయిలో ఉండేదో వరమ్మను చూస్తే తెలిసేది. ఆమె కళ్లద్దాల్లో ఒక అద్దమే బాగుండేది. ఇంకో అద్దం పగిలి గీతలు పడి ఉండేది. ఫ్రేమ్ కూడా ఒక పక్క మొత్తం విరిగిపోవడంతో, దానికి ఒక సన్నని పొడవాటి బట్టపేలిక కట్టి చెవి చుట్టూ చుట్టుకుని ఉండేది. "అయ్యో! గంత పాడయింది. ఇంకోటి కొనుక్కోక పోయినవా?!" అని మేము అడిగితే.. "పైసల్ గావొద్దామ్మా?!" అనేది. మేము నిస్సహాయులం అయ్యేవాళ్లం. వాళ్లది చాలా చిన్న ఇల్లు. గోడలకు దేవుళ్ల పటాలూ, క్యాలెండర్లూ, దూలాలకు ఫొటోఫ్రేములూ వేళ్లాడుతూ ఉండేవి. అందులో ఒక ఫొటో మమ్మల్ని చాలా భయపెట్టేది. అది వాళ్ల పెద్ద కూతురిది. పక్కూరి సంబంధమే అని పెళ్లి చేస్తే.. వాళ్లు చిత్రహింసలు పెట్టేవాళ్లట. చివరికి ఆమె ఉరేసుకుని చనిపోయిందట. విషాదం ఏమిటంటే.. అప్పటివరకూ ఆమె ఒక్క ఫొటో కూడా దిగలేదట. శవ పంచనామా సమయంలో వచ్చిన ఫొటోగ్రాఫర్‌ను బతిమిలాడి.. కొన్ని డబ్బులిచ్చి ఆమెది ఒక ఫొటో తీయించి ఫ్రేమ్ కట్టించి పెట్టుకున్నారట. మెడలో ఉరితాడుతో, బయటికి పొడుచుకు వచ్చిన నాలుకతో.. భయంకరంగా ఉండేది.

ఆమె రెండో కూతురు కూడా చాలామంచిది. కానీ పెళ్లయినా వీళ్లింట్లోనే ఉండేది. కుట్టు మిషన్ మహత్యమో ఏమో గానీ.. తరువాతి ఇద్దరు మగపిల్లల్నీ, ఇద్దరు ఆడపిల్లల్నీ బాగానే చదివించింది వరమ్మ. ఆడ పిల్లలిద్దరూ గవర్నమెంట్ టీచర్లయ్యారు. మగవాళ్లలో పెద్దాయన బొంబాయి వెళ్లి టైలర్ అయ్యాడు. అప్పట్లో బాంబే టైలర్స్ అంటే చాలా క్రేజ్ ఉండేది. ఓసారి మా నాన్న మా పుట్టిన రోజుల గౌన్ల కోసం అప్పుడే కొత్తగా వస్తున్న మంచి ప్రింటెడ్ సింథటిక్ బట్ట తెచ్చాడు. ఆ టైంలో ఈ బాంబే టైలర్ ఎందుకో వచ్చాడు. "నేను బ్రహ్మాండంగా కుడతా!" అని మా అమ్మను కన్విన్స్ చేసి తీసుకెళ్లాడు. మాకు ప్రతిరోజూ ఆ ఫ్రాకులు వేసుకున్నట్టు కలలే! పొద్దున లేవగానే వాళ్లింటికి పరిగెత్తడం.. "ఇవాళ శనివారం, నిన్న అమాశ.. కొత్తబట్టలు కుట్టొద్దు" అంటూ కారణాలు చెప్పి, అతడు పని మొదలుపెట్టకపోవడం.. చూసి నిరాశపడటం జరిగేది. చివరికి అక్క పుట్టినరోజు రేపనగా మొత్తానికి రెండు గౌన్లు కుట్టి తెచ్చాడు. అవి చూసి మేము నీరుగారి పోయాం. అక్క బాగా సన్నం, పొడవు. తనకేమో గౌను పొట్టిగా కుట్టి నడుమూ, చేతులూ కూడా కరెక్టుగా సరిపడేంతగా ఇంక ఏమాత్రం పెంచడానికి వీల్లేనట్టు కుట్టాడు. నేను కొంచెం బొద్దు. నాకు సరిపడేలాగానే కుట్టి.. చేతులు మాత్రం ఒకటి పొడవూ, ఒకటి పొట్టీ.. ఇలా కుట్టాడు. ఒకరిది ఒకరం ఎక్స్చేంజ్ చేసుకోలేని పరిస్థితి. మేము గునుస్తుంటే అమ్మ.. "పోనీలే! నేను సరిజేస్త తియ్యండి" అని మమ్మల్ని ఓదార్చింది. అమ్మ జాకెట్లు అమ్మే చేతితో కుట్టుకునేది.

"ఇంతకూ బొంబాయిల నువ్ ఏం జేస్తవయ్యా?!" అని నాన్న అడిగితే.. "అక్కడ బట్టలు అందిస్త! మడుతబెడ్త. అయిన ఫీ రోజు జూస్త గద! మంచిగనే కుడ్త గనీ, గీడ మా అమ్మ మిషిని మంచిగలేదు" అన్నాడట. అట్లా అయ్యింది మా బొంబాయి టైలర్ పని.

# నా కలల రచన.. తెలంగాణ కళ

భారత వాణిజ్య, పారిశ్రామిక మండళ్ల సమాఖ్య (ఫిక్కీ) మహిళలకోసం 'ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్' అనే ప్రత్యేక విభాగాన్ని నడుపుతున్నది. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త రీతూషా దీనికి చైర్ పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. బిజినెస్ ఫ్యామిలీ నుంచే వచ్చినా.. తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించి.. మహిళా ఆంత్రప్రెన్యూర్లకు దిక్సూచిగా మారారు. తనదైన పరిశోధనతో తెలంగాణ కళలపై ఒక పుస్తకాన్నీ తీసుకువస్తున్నారు రీతూ. ఆ ప్రయాణం ఆమె మాటల్లో.. నేను పుట్టి పెరిగింది హైదరాబాద్‌లోనే. నాన్న శివశంకర్ అగర్వాల్ పేరున్న వ్యాపారవేత్త. రబ్బరు ట్యూబుల ఎగుమతి-దిగుమతి వ్యాపారం చేసేవారు. నేను పెండ్లాడింది కూడా హైదరాబాదీనే. మా వారు అమిత్ షా. హరిద్వార్ హొటల్స్, క్రీమ్‌స్టోన్, స్కూప్స్ ఐస్‌క్రీమ్స్ తదితర వ్యాపారాలు ఉన్నాయి. పెండ్లయిన నాటి నుంచి నేను కూడా కుటుంబ వ్యాపారంలో పాలుపంచుకుంటున్నా. మా మామగారు కూడా నన్ను ఎంతగానో ప్రోత్సహించేవారు.



అయినా సరే ఎక్కడో చిన్న అసంతృప్తి. నాకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు కావాలనిపించేది. అందుకే రెండో బిడ్డ పుట్టాక జువెలరీ డిజైనింగ్, డైమండ్ గ్రేడింగ్, జెమాలజీ క్షుణ్నంగా అధ్యయనం చేశాను. నేను డిజైన్ చేసిన నగలతో ఎగ్జిబిషన్లు కూడా నిర్వహించాను. వాటికి మంచి స్పందన లభించేది. దీంతో 'రీతూస్ కస్టమైజ్డ్ డిజైనర్ జువెలరీ' పేరిట నగల తయారీ సంస్థను నెలకొల్పాను. ఆభరణాల వ్యాపారం నాకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది. సృజనాత్మక డిజైనర్‌గా నన్ను సమాజానికి పరిచయం చేసింది. నా జీవితంలో ఇదో ముఖ్యమైన మలుపు. ఓ సంస్థను సమర్థంగా నిర్వహించడం సులభమైన విషయం కాదు. ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. అన్నిటినీ చిరునవ్వుతో ఎదిరించాను. నా కల నిజం చేసుకున్నాను.

**నలుగురి కోసం**

నా వంతుగా సమాజానికి ఎంతోకొంత తిరిగిఇవ్వాలనే ఉద్దేశంతో నేను, మా తమ్ముడు, అతని స్నేహితులు తలోచేయి వేసి.. కృపా ఫౌండేషన్ స్థాపించాం. దుర్గాబాయి దేశ్‌ముఖ్ పాఠశాలతో పాటు, బేగంపేట్‌లోని అంధ విద్యార్థుల బడిలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఆ విద్యా సంస్థల అవసరాలను బట్టి ఆర్థిక సాయం అందిస్తున్నాం. మా ఫౌండేషన్ ద్వారా దాదాపు ఎనభై మంది పేద పిల్లలు ఉన్నత చదువులకు వెళ్లారు. ప్రయోజకులు అయ్యారు. మన చుట్టూ ఉన్న మనుషుల ముఖంలో నవ్వు కనిపిస్తేనే మనం సంతోషంగా ఉండగలం అని నమ్ముతాన్నేను. నాకు తొలినుంచీ చేనేత వస్త్రాలంటే ప్రాణం. నా దగ్గర అన్ని రకాల నేత చీరలూ ఉన్నాయి. అందులోనూ ఇక్కత్ బాగా నచ్చుతుంది. ఒకసారి పుట్టపాక వెళ్లాను. అక్కడ తేలియా రుమాల్ తయారీ విధానం నన్ను ఎంతో ఆశ్చర్యపరచింది. అదో సంక్లిష్టమైన ప్రక్రియ. దారాలకు రంగులేయడం ఎంతో కష్టం. అందుకే ఫిక్కీ సంస్థ ద్వారా తేలియా రుమాల్‌ను దత్తత తీసుకుందామని నిర్ణయించుకున్నాం. ప్రోత్సాహం కరువైతే ఓ గొప్ప పనితనం మరుగునపడిపోతుంది. మన మట్టి మీద ప్రేమతో.. తెలంగాణ కళలు, సంస్కృతి మీద మూడు వందల పేజీల పుస్తకం రాశాను. అందుకోసం ఎనిమిది నెలలకు పైగా లోతైన అధ్యయనం చేశాను. చేనేత, నగలు, వారసత్వ ప్రదేశాలు.. ఇలా పది అధ్యాయాలున్న ఈ పుస్తకాన్ని నెలాఖరులో ఆవిష్కరించనున్నాం. ఇందులో అషుర్‌ఖానా, పురానా హవేలి, దోమకొండ కోట లాంటి వాటి గురించి ఆసక్తికరమైన విషయాలు చెప్పబోతున్నా. తెలంగాణ ఘనతను ప్రపంచానికి చాటిచెప్పే రచన ఇది. మాది ఉమ్మడి కుటుంబం. నాకు ఇద్దరు పిల్లలు. ఇంటి బాధ్యతలు చూసుకుంటూనే వ్యాపారం నిర్వహించడం అలవాటైంది. మనం ఏ స్థానంలో ఉన్నా మహిళగా అన్ని బాధ్యతలూ నిర్వర్తించాల్సిందే. అలా అని ఎప్పుడూ మన మెదడులో అడ్డుగోడలు నిర్మించుకోకూడదు. స్వేచ్ఛగా ఆలోచించగలిగితేనే లక్ష్యాన్ని సాధించగలం.

**మహిళల అభివృద్ధి లక్ష్యంగా..**

ఫిక్కీతో నా అనుబంధం పద్దెనిమిది ఏండ్లుగా కొనసాగుతున్నది. ట్రెజరర్, ప్రోగ్రామ్ డిజైనర్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ.. ఇలా వివిధ హోదాల్లో పనిచేశాను. ఇప్పుడు చైర్‌పర్సన్! ఈ ప్రస్థానం ఎంతో సంతోషాన్నిచ్చింది. ఈ ఏడాది మా లక్ష్యం సస్టెయినింగ్ హర్ ఎబిలిటీస్.. మహిళ సామర్థ్యాల అభివృద్ధికి తోడ్పడటం. లక్ష్యాలు, సంస్కృతి, విద్య, ఆరోగ్యం.. ఈ నాలుగు అంశాలూ మూలస్తంభాలుగా ముందుకు వెళ్తాం. ఐడియా స్థాయి నుంచే మహిళావ్యాపార వేత్తలకు తోడుగా ఉండాలనుకుంటున్నాం. ఇప్పటికే వ్యాపారాలు నడుపుతున్నవారు సమకాలీన పరిజ్ఞానాన్ని, ఆధునిక నైపుణ్యాన్ని పెంచుకోవడానికి మా వంతుగా సాయపడుతున్నాం. ఆ ప్రయత్నంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లాంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల సహకారం తీసుకునే ఆలోచన ఉంది. ఫిక్కీ బోర్డు స్థాయిలో మరింత మంది మహిళల్ని చూడాలని నా ఆకాంక్ష. రీతూషా తన భర్త వ్యాపారంలో పాలుపంచుకుంటున్నది అని అనిపించుకోవడం కన్నా, రీతూషా ఒక జువెలరీ డిజైనర్, ఫిక్కీ ప్రతినిధి.. ఇలా అనిపించుకోవడం నాకు సంతోషాన్నిస్తుంది. ఆ ముద్ర కోసం ఎంత కష్టపడటానికైనా సిద్ధం.

# శిల్పా కల్చర్!



గుర్తింపు తెచ్చుకోవాలంటే ఐఐఎమ్‌లోనే చదవాలా? అవార్డులు అందుకోవాలంటే బహుళజాతి కంపెనీలే స్థాపించాలా? అవసరం లేదు. ప్రతిభ సరిపోతుంది. పట్టుదల తోడైతే విజయం దానంతట అదే వరిస్తుంది. సూర్యాపేటకు చెందిన నెమరుగొమ్ముల శిల్ప " విజయరహస్యం ఇదే. పట్టు చీరల వ్యాపారం చేసిన అనుభవంతో ఈ రంగంలోకి అడుగు పెట్టిందామె. 'లీఫ్ టు క్లాత్' కాన్సెప్ట్‌తో సక్సెస్‌ఫుల్ ఆంత్రపెన్యూర్‌గా ఎదిగింది. సూర్యాపేటకు చెందిన నెమరుగొమ్ముల శిల్ప సాధారణ గృహిణి. డిగ్రీ వరకు చదివింది. పదిహేనేండ్లు పట్టు చీరల వ్యాపారం చేసింది. ఇది కాదు.. కొత్తగా ఇంకేమైనా చేయాలని సంకల్పించింది. మహిళలు అంతగా ఆసక్తిచూపని సెరికల్చర్ రంగంలో అడుగుపెట్టింది. భర్త రవీందర్ రావు సహకారంతో సూర్యాపేట పక్కనే ఉన్న తిమ్మాపురంలో తొమ్మిది ఎకరాలు కొనుగోలు చేసింది. మల్బరి సాగుకు ఆ నేలలు అనుకూలమో, కాదో తెలుసుకునేందుకు మట్టి పరీక్షలు చేయించింది. సానుకూలమైన ఫలితాలు రాగానే.. సేంద్రియ విధానంలో మల్బరి సాగు ప్రారంభించింది. గతంలో పట్టు పురుగుల గుడ్లను బెంగుళూరు, మైసూర్ తదితర ప్రాంతాల నుంచి రైతాంగం దిగుమతి చేసుకునేది.

ఈ పంట కాలపరిమితి ఇరవై రోజులే కావడంతో.. గుడ్ల సరఫరాలో ఆలస్యం కారణంగా నష్టాలు వచ్చేవి. దీంతో ఇక్కడే పట్టుగూళ్ల పెంపకాన్ని చేపట్టాలని నిర్ణయించుకుంది శిల్ప. మరింత నైపుణ్యం కోసం మల్బరి సాగు, పట్టుపురుగుల పెంపకంపై బెంగుళూరులో శిక్షణ తీసుకుంది. ప్రస్తుతం, ప్రభుత్వ సహకారంతో ఛాకీ సెంటర్‌ను ఏర్పాటు చేసుకుని తిమ్మాపురంలోనే పట్టుగూళ్లను ఉత్పత్తి చేస్తున్నది. లాభాల బాటలో నడుస్తున్న వ్యాపారాన్ని చూసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గింపు ధరలో ఆటోమెటిక్ సిల్క్ రీలింగ్ మెషీన్ మంజూరు చేశాయి. అలా రూ.3 కోట్ల పెట్టుబడితో మౌలిక సదుపాయాలు సమకూర్చుకున్నది శిల్ప. గత నాలుగేండ్లుగా, ఇక్కడ ఏర్పాటు చేసిన రీలింగ్ మెషీన్‌పై పట్టు దారం తయారవుతున్నది. సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలతోపాటు తెలంగాణలోని పలు ప్రాంతాలకు పట్టు గూళ్లు, దారాలు సరఫరా అవుతున్నాయి.

**లీఫ్ టు క్లాత్ కాన్సెప్ట్‌తో..**

పెండ్లి వేడుకలైనా, పండగ సంబురాలైనా, శుభకార్యమైనా.. పట్టువస్త్రాల రెపరెపలే ప్రత్యేకతను చాటుతాయి. అయితే వస్త్రాల తయారీకి ఉపయోగించే 'పట్టు' దారం ఉత్పత్తి ఎంతో సంక్లిష్టమైన ప్రక్రియ. పట్టు గూళ్ల నుంచి దారాన్ని తీయడం.. దాన్ని వస్త్రాల తయారీకి అనుగుణంగా రెండు మూడు పోగులు కలిపి పురివేయడం.. తదితర పనులన్నీ రీలింగ్ యంత్రంపై చేస్తారు. దీన్ని 'లీఫ్ టు క్లాత్' కాన్సెప్ట్‌తో సమర్థంగా నిర్వహిస్తున్నది శిల్ప. ఆమె నెలకొల్పిన ఎస్ఆర్ సిల్క్ కంపెనీ పట్టు దారాలను తయారుచేసే స్థాయికి ఎదిగింది. పట్టువస్త్రాల తయారీ దిశగా కంపెనీని తీసుకెళ్లడమే తన లక్ష్యం అంటున్నది శిల్ప.

**వీ హబ్ తోడ్పాటు**

వీ హబ్ శిక్షణ కార్యక్రమాలు శిల్ప వ్యాపార అభివృద్ధికి దోహదపడ్డాయి. దీనివల్ల అకౌంటింగ్, మార్కెటింగ్, బ్యాంకింగ్ వంటి అంశాలపై అవగాహన పెరిగింది. ఆ నైపుణ్యమే ఆమెకు మహిళా పారిశ్రామిక వేత్తగా గుర్తింపు తెచ్చిపెట్టింది. జాతీయ స్థాయి పురస్కారంతోపాటు తెలంగాణలో ఉత్తమ రైతు, రైతుమిత్ర వంటి అవార్డులను అందుకున్నది శిల్ప. పత్తి లాంటి పంటలను సాగు చేసి నష్టపోయే బదులు, సెరి కల్చర్‌వైపు అడుగులు వేయాలని రైతులకు సూచిస్తున్నదామె. తెలంగాణలో ఈ పంటకు మంచి గిరాకీ ఉండటం వల్ల రెండు ఎకరాలు ఉన్న రైతు కూడా రూ.10వేల పెట్టుబడితో రూ.70వేల వరకు సంపాదించ వచ్చని సలహా ఇస్తున్నది. నిజానికి, పంట కాల వ్యవధి కూడా తక్కువే. దిగుబడి సొమ్ము వెంటనే చేతికి వచ్చేస్తుంది. రైతుకు అన్ని విధాలా లాభమే. 'మూస ప్రయాణంతో ఎలాంటి ఫలితాలూ సాధించలేం. రైతులు సృజనాత్మకంగా ఆలోచించాలి' అని సలహా ఇస్తున్నది శిల్ప.

# పోషకాలతో.. పొడవాటి కురులు



మన ఆరోగ్యాన్ని జుట్టు పట్టిచూపుతుంది. రంగు మారితే ఒక సమస్య,మందం తగ్గితే ఒక రుగ్మత, ఊడితే ఒక ఉపద్రవం. ఇక, బట్టతల వస్తే బ్రహ్మాండం బద్దలైనంత పెద్ద గండమే. కాబట్టి మీ కేశాలను ఆరోగ్యంగా ఉంచుకోండి. రోగాలను ఆమడదూరంలో ఉంచండి.

జుట్టు కాంతిహీనంగా, పెళుసుగా ఉంటే, మందం తగ్గినట్టు అనిపిస్తుంటే పోషక విలువల లోపం ఉన్నట్టు. వెంట్రుకలు రాలిపోవడాన్ని పౌష్టికాహారం అరికడుతుంది. కాబట్టి, సరైన మోతాదులో ప్రొటీన్లు తీసుకోవాలి. విపరీతమైన డైటింగ్ వల్ల కూడా వెంట్రుకలు రాలిపోతాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు లోపించడం, బాగా రిఫైన్ చేసిన కార్బొహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకోవడం కూడా ఇందుకు కారణమే. స్థూల, సూక్ష్మ పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారంతో జుట్టు రాలడాన్ని అరికట్టవచ్చు.

వెంట్రుకల ఆరోగ్యానికి అత్యావశ్యకమైన పోషకాలలో విటమిన్-ఎ ఒకటి. గుమ్మడి గింజలు, పాలకూర, పాలు, పెరుగు.. విటమిన్-ఎ నిధులు. ఇక విటమిన్-సి శరీరం ఐరన్‌ను శోషింపజేసుకోవడంలో తోడ్పడుతుంది. ఆరోగ్యకరమైన కురుల తయారీకి సహకరిస్తుంది. ఉసిరి, నిమ్మ, బెల్ పెప్పర్స్, జామ, స్ట్రాబెర్రీ.. విటమిన్-సి వనరులు.

బయోటిన్‌గా పిలిచే విటమిన్-బి 7 కుదుళ్ల పనితీరును మెరుగుపరుస్తుంది. కెరాటిన్ ఉత్పత్తిని పెంచుతుంది. జుట్టు విపరీతంగా రాలిపోయే రుగ్మత.. అలోపేసియా చికిత్సలో బయోటిన్‌ను ఉపయోగిస్తారు. ఇది బట్టతలను నివారించడంలోనూ సహాయకారిగా ఉంటుంది. బాదం, కాలీఫ్లవర్, పుట్టగొడుగులు, గుడ్లు, గోధుమ పొట్టు బయోటిన్ గనులు. శరీరంలో ఐరన్ స్థాయులు తగ్గిపోవడం కూడా బట్టతలకు దారితీస్తుందని అధ్యయనాల్లో తేలింది. వేయించిన శనగలు, మెంతి చిక్కి లేదా లడ్డు, బఠాణీలు, రాజ్మా, జీడిపప్పు శరీరంలో ఐరన్ లోపానికి మంచి మందులు.

వెంట్రుకలు ఆరోగ్యంగా పెరగడానికి, దృఢంగా ఉండటానికి అత్యవసరమైన ఖనిజాల్లో జింక్ ముఖ్యమైంది. పప్పులు, గుమ్మడిగింజల్లో జింక్ పుష్కలంగా ఉంటుంది. అయితే, జింక్ ఎక్కువైతే ప్రయోజనాలు తిరగబెడతాయి. అందువల్ల పోషక లోపాలు తలెత్తిన సందర్భాల్లో సప్లిమెంట్లను తగిన మోతాదులోనే తీసుకోవాలి.

చివరగా, వెంట్రుకలు రాలిపోవడాన్ని నివారించాలంటే ఆహారంలో తగినన్ని ప్రొటీన్లు ఉండాలి. రోజువారీ ఆహారంలో పాలు, పెరుగు, గుడ్లు, చిక్కుళ్లు, చికెన్, ఫిష్, పనీర్.. వీటిలో కనీసం మూడు పదార్థాలు ఉంటేనే శరీరానికి అవసరమైన ప్రొటీన్లు అందుతాయి. కురుల పెరుగుదలకు ముడిపదార్థాలూ దొరుకుతాయి.

# ట్రాన్స్‌ఫర్మేషన్!

ట్రాన్స్ జీవితాల్లో ట్రాన్స్‌ఫర్మేషన్‌మొదలైంది. ఇక నుంచీ యాచకులుగా భావించాల్సిన పన్లేదు. ఇంకో రూపంలో ఊహించుకోవాల్సిన అవసరం లేదు. వాళ్లిప్పుడు స్వయం ఉపాధి బాటలో నడుస్తున్నారు. సృజనాత్మకతకు మెరుగులు దిద్దుకుంటున్నారు. తెలంగాణ సర్కారు చేయూతతో మార్పు జెండా ఎగరేస్తున్నారు.

ట్రాన్స్‌జెండర్లు అంటేనే సమాజంలో చులకన భావం. ఆత్మీయులు సైతం చీదరించుకునే దయనీయ స్థితి. లింగమార్పిడి చేయించుకున్న వ్యక్తుల జీవితాలైతే మరీ దుర్భరం. చదువులేక, స్వశక్తితో ఎదిగే స్తోమత లేక, ఎవరూ ఉపాధినివ్వక, జీవనం సాగించే మార్గం తెలియక.. అనేక మంది భిక్షాటన చేస్తూ పొట్టపోసుకుంటున్నారు. అటు ఇటుకాని ఆ జీవితాలను ఆదుకున్న ప్రభుత్వాలే లేవు. కానీ, దేశంలోనే తొలిసారిగా తెలంగాణ సర్కారు ఆ దిశగా చర్యలు చేపట్టింది. ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి శిక్షణ ఇచ్చి గౌరవప్రదమైన జీవితానికి అవకాశం కల్పించింది.

ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసింది. రూ.2 కోట్ల నిధులు కేటాయించింది. మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో.. ఉమెన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులతో 23 మందితో శిక్షణ కార్యక్రమానికి నాంది పలికింది. తొలుత ప్రభావన జూట్ అండ్ అలైడ్ ఫైబర్స్ మల్టీస్టేట్ ఉమెన్స్ కో ఆపరేటివ్ సొసైటీ, ట్రాన్స్ ఈక్వాలిటీ సొసైటీ అండ్ మౌంట్ ఫోర్డ్ సోషల్ ఇన్‌స్టిట్యూట్‌ల సహకారంతో కూకట్‌పల్లిలోని దుర్గాబాయి శిశు వికాస కేంద్రంలో 21-55 ఏండ్ల వయసు ట్రాన్స్‌జెండర్స్‌కు జూట్ బ్యాగుల తయారీలో శిక్షణ ఇప్పించింది. డిజైన్ కటింగ్, స్టిచింగ్.. ఇలా అన్ని విధాలుగా తర్ఫీదునిచ్చింది.



**దేశంలోనే మొదటి యూనిట్..**

ఉపాధి శిక్షణతో సరిపెట్టకుండా ట్రాన్స్‌జెండర్లు స్వశక్తితో ఎదిగేందుకు కావలసిన అన్ని చర్యలనూ తీసుకున్నది తెలంగాణ ప్రభుత్వం. అందులో భాగంగా దివ్యాంగుల, లింగమార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రూ.54,79,226 వ్యయంతో సూరారంలో జూట్‌బ్యాగుల తయారీ కేంద్రాన్ని నెలకొల్పింది. ఈ సంస్థ ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ వ్యక్తుల నుంచి ఆర్డర్లను తీసుకుంటున్నది. ట్రాన్స్‌జెండర్ల ద్వారా ల్యాప్‌టాప్, షాపింగ్ జూట్ బ్యాగులను ఉత్పత్తి చేయిస్తూ.. మార్కెటింగ్ బాధ్యతలనూ తలకెత్తుకున్నది.

ఇక్కడ శిక్షణ పొందిన ట్రాన్స్‌జెండర్లకు ఏడాది పాటు ఉపాధి కల్పిస్తున్నది. ఇప్పటికే కొందరు సొంతంగా యూనిట్లు పెట్టుకున్నారు. మరి కొందరు విద్యా సంస్థలలో క్రాఫ్ట్ టీచర్లుగా స్థిరపడుతున్నారు. నెలనెలా జీతాలు అందు కుంటున్నారు. దీంతో శిక్షణ కోసం ముందుకు వస్తున్నవారి సంఖ్య మరింత పెరుగుతున్నది. ట్రాన్స్‌జెండర్ల కమ్యూనిటీలో ఇదో సరికొత్త పరిణామం.

**వసతి.. ఉపకార వేతనాలు.. రుణాలు**

తొలుత 45 రోజుల పాటు జరిగే జూట్‌బ్యాగుల శిక్షణ శిబిరంలో రోజుకు రూ.200 చొప్పున ఉపకారవేతనం ఇస్తారు. ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారు. శిక్షణ అనంతరం ఏడాదిపాటు ఉపాధి కల్పిస్తూ.. ఆ సమయంలో నెలకు రూ.15,600 వేతనం చెల్లిస్తారు. ఇది కాకుండా.. రవాణా, భోజన వసతి అదనం. ఉబెర్, ఓలా తదితర రవాణా యాప్స్ ద్వారా అనేక ఉపాధి అవకాశాలు పుట్టు కొస్తున్నాయి. వ్యాపార నిర్వహణలో ఓ వాహనం తప్పనిసరి కూడా. దీంతో టూవీలర్, త్రీవీలర్ రైడింగ్‌లో శిక్షణ అందిస్తున్నారు. ఇందుకోసం దుర్గాబాయి శిశు వికాసకేంద్రంలో ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేశారు. శిక్షణ పూర్తయినవారు యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు రుణాలను మంజూరు చేస్తున్నారు. బ్యాంకు లింకేజీ లేకుండా రూ.50 వేలు నేరుగా అందిస్తుండగా, 80 శాతం సబ్సిడీపై లక్ష, 70 శాతం సబ్సిడీపై 2 లక్షలు, 60 శాతం సబ్సిడీపై 2 లక్షల నుంచి 10 లక్షల వరకు రుణాలను మంజూరు చేస్తున్నారు. 'సమాజంలో అత్యంత వివక్షకు గురవుతున్న లింగమార్పిడి మహిళలకు అండగా నిలుస్తూ కేసీఆర్ సర్కారు అనేక చర్యలు చేపట్టింది. జూట్‌బ్యాగుల తయారీ అనేకాదు.. ఇతర రంగాల్లోనూ శిక్షణ ఇచ్చేందుకు, రుణాలు మంజూరు చేసేందుకు కృషిచేస్తున్నాం' అంటారు లింగ మార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ ప్రతినిధి శైలజ.

**విజయ స్వరాలు**

నిన్న మొన్నటి వరకూ ఆ గొంతుకలలో ఆత్మన్యూనత తొంగి చూసేది. ఇప్పుడు అవే స్వరాలు ఖంగుమంటున్నాయి. పడాల నందిని జీవితమే తీసుకోండి. 'అంతకుముందు భిక్షాటన చేస్తూ అందరిలానే జీవించాను. అంతా చీదరించుకునేవారే. కానీ జూట్‌బ్యాగుల తయారీలో శిక్షణ తీసుకున్న తరువాత నా జీవితం మారిపోయింది. అక్కడే ఏడాది పాటు పనిచేశాను. ఇప్పుడు సొంతంగా బ్యాగుల తయారీ చేపట్టాను. మరోవైపు ఒక ఎన్జీవోలో బ్యాగుల తయారీ శిక్షకురాలిగా నెలకు రూ.20వేల వేతనంతో పనిచేస్తున్నా' అంటూ తన కథ వినిపించింది నందిని. ఒకటా, రెండా.. ఇలాంటి గొంతుకలు అనేకం.

# శ్రీ వేంకటేశ్వర దివ్యచరిత్ర-2

## భృగువు చరిత్ర:



భృగువు బ్రహ్మమానసపుత్రులలో ఒకడుడు.
ఇతని పుత్రుఉడు కవి. పౌత్రుడు అసురులకు గురువు అయిన శుక్రాచార్యులు.
భార్గవ వంశ మూలపురుషుడు అయిన  భృగువు బ్రహ్మ హృథయ స్థానం నుండి జన్మించెను
ఇదికాక ఇతనికి ఖ్యాతివలన ధాత, విధాత అని ఇరువురు కొడుకులు కలిగిరి. అందు ధాతకు మృకండుఉడు, విధాతకు ప్రాణుఉడును జన్మించిరి.
ప్రాణుని కొడుకు వేదశిరుఉడు. వేదశిరుని కొడుకు ఉశేనస్సు. మృకండుని కొడుకు మార్కండేయుఉడు.
భృగు మహర్షి ప్రజాపతులలో నవ బ్రహ్మలలో అగ్రజుడు కనుక ఆయన అత్యంత శక్తివంతుడే కాకుండ సకల దేవతలకు సకల ఋషులకు మానవులకు పూజ్యుడు
వారుణ యాగమున అగ్ని తేజమున జన్మించెను కనుక "వారుణీ విద్య" కు అధిపతి అయ్యారుఇతఉడు భాగీరథీ దక్షిణతీరమున మహాపద్మము అనియెడు పురమునందు ఉండెనుఅతని భార్య  పులోమ గర్భవతిగా ఉన్నప్పుడు, ఒకనాడు భృగువు "నేను నదీ స్నానానికి వెళ్ళొస్తాను, ఈలోగ నువ్వు నిత్యాగ్నిహెూత్రానికి అవసరమిన  సామాగ్రి కూర్చుము" అని చెప్పి వెడలినాడు.
పులోమ హెూమగుండంలో అగ్ని వెలిగించి, మిగతా పనులు చేసుకుంటూ వుండగా
పులోముడు అను రాక్షసుడు, అక్కడికి వచ్చి ఆమెను చూసి కామించి, ఆమె గురించి అగ్నిదేవున్ని అడుగుతాడు.
" నేను నిజం చెప్పిన పులోమకి హాని కలుగును, అబద్ధము చెప్పిన నాకు అసత్య దోషము అంటును అని" అని అగ్నిదేవుడు యోచించి
చివరికి నిజమ చెప్పాలనే నిర్ణయంతో, ఆమె భృగు మహర్షి భార్య పులోమ అని చెప్తాడు.
పులోముడు ఆమెను పెళ్ళి కాకముందు ప్రేమిస్తాడు
కాని పులోమ తిరస్కరిస్తుంది.
ఇప్పుడు సమయం వచ్చిందని ఆమెను చెరబట్టాలని నిశ్చయించి
 పేద్ద వరాహంగా మారి ఆమెను తన భుజాలపై వేసుకుని పారిపోవడానికి ప్రయత్నించగా ఆమెకు ప్రసవం జరిగి మగ పిల్లవాడు జన్మిస్తాడు
అతనే చ్యవనడు, అత్యంత శక్తి మంతుడు
ఆ బాలుడు కోపంతో పులోమున్ని చూడగానె, మంటలలో పులోముడు కాలిపోతాడు.
అప్పుడు పులోమ ఆ పిల్లవాని తీసుకొని ఆశ్రమానికి పోయి జరిగిందంతా భృగువు కి చెప్తుంది.
భృగువు కోపంతో నీ గురించి ఎవరు చెప్పారు అని అడుగుగా అగ్నిదేవుడు చెప్పాడు అని పులోమ చెప్తుంది.
అగ్నిదేవుడు నేను అబద్ధం చెప్పిన పాపం చుట్టుకుంటుందని నిజం చెప్పాను అని
 పలుకగా   భృగువు " ఇక నుండి నువ్వు సర్వభక్షకునివి అగుదువు" అని శపిస్తాడు.
అప్పుడు అగ్నిదేవుడు "నేను సర్వభక్షకున్ని అయిన, దేవతలకు హవిస్సులు ఎలా తెసుకెళ్ళలి" అని, తన మంటలను ఆపివేస్తాడు.
ఇక హెూమాలు, దేవతలకు హవిస్సులు లేకపోవడంతో బ్రహ్మదేవుడు అగ్ని దగ్గరికి వచ్చి
"ఓ అగ్నిదేవా, భృగువు శాపం ప్రకారం నువ్వు సర్వభక్షకునివే,
కానీ నీ పవిత్రత పోలేదు కావున నువ్వు ఎప్పటిలాగే దేవతలకు హవిస్సులు చేరవేస్తూండు"
అని చెప్పగా  అగ్నిదేవుడు అంగీకరిస్తాడు
ఇంతటి  శక్తి మంతుడు ఆ భృగు మహర్షి అంతే కాక
భగవద్గీతలో శ్రీ కృష్ణ పరబ్రహ్మ భృగువు గురించి ఇలా పలికెను
శ్లో: మహర్షీణాం భృగురహం గిరామస్మ్యేక మక్షరం!
 యజ్ఞానాం జపయజ్ఞోస్మి స్థావరాణాం హిమాలయం!!
మహర్షులలో భృగుమహర్షిని నేనే
అక్షరములలో ఓంకారమును నేనే
యజ్ఞములలో జపయజ్ఞము నేనే
స్థావరములలో హిమాలయమును నేనే యని పరమాత్మ పలికెను
అనగా శ్రీ మహా విష్ణువే "భృగు మహర్షి" యని అవగతమవుతున్నది
తన తపఃశక్తిచే తన పాదమునఒక నేత్రం మొలిచేలా చేసుకున్నమహా విశిష్టత కలిగిన మహాత్ముడు భృగు మహర్షి
ఆందువల్ల త్రిమూర్తులను పరీక్ష జేయగల కార్యమాయన మాత్రమే నిర్వర్తింపగలడు అని నిశ్చయించినారు
తక్కిన మునులు కూడా "భృగువును పంపినచో పని చక్కబడును" అని ఏకీభవించిన వారయి వారి ఆమోదమును తెలిపిరి.
భృగువు తన పై బెట్టిన దుష్కర కార్యసాధనకై వారి వద్ద శెలవు గైకొని వెడలినాడు..
 నిత్యనిర్మల గోవిందా, నీలమేఘశ్యామా గోవిందా, పురాణపురుష గోవిందా, పుండరికాక్ష గోవిందాబీ
 గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా, గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా.
శ్రీవేంకటేశ్వరునిదివ్య లీలల లో మరికొన్ని తదుపరి సంపుటిలో తెలుసుకుందాం.

# విజయవాడ కనకదుర్గమ్మ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెజవాడ కనకదుర్గమ్మ కొలువైన (ఇంద్రకీలాద్రి) శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం. అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకి.. అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. ఇక్కడ శ్రీచక్ర అధిష్టాన దేవత దుర్గమ్మగా వెలసింది! కోరినవారికి వరాలిచ్చే కొంగు బంగారంగా 'బెజవాడ కనకదుర్గ'గా వాసికెక్కింది. ఈ దుర్గ గుడి క్షేత్ర పాలకుడు.. ఆంజనేయస్వామి. అందుకే ఇక్కడికొచ్చే భక్తులు ముందుగా హనుమను దర్శించుకొని.. ఆపై అమ్మవారిని.. మల్లేశ్వరస్వామివారిని దర్శించుకుని.. ఆశీస్సులు పొందుతుంటారు.

**ఇంద్రకీలాద్రి స్థలపురాణం**

త్రైలోక్యమాత.. దుర్గాదేవి లోకకంటకుడైన మహిషాసురుడిని సంహరించిన అనంతరం.. ఇంద్రాది దేవతల కోరికపై పరమ పవిత్రమైన ఇంద్రకీలాద్రి మీద మహామహిమాన్వితమైన మహిషాసుర మర్దిని రూపంలోనే స్వయంభువుగా వెలిసింది. ఇక్కడే 12వ శతాబ్దంలో విష్ణువర్ధన మహారాజు అమ్మవారిని కొలిచినట్లు శాసనాలు చెబుతున్నాయి. విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణ దేవరాయలు అమ్మవారిని దర్శించుకున్నట్లు చరిత్రలో ఉంది. ఉగ్ర స్వరూపిణిగా ఉన్న అమ్మవారిని శంకరాచార్యులు దర్శించుకుని శ్రీచక్రం వేసి శాంతి స్వరూపిణిగా మార్చారని స్థలపురాణంలో ఉంది.పరిసరాల్లోని ఉపాలయాలు: ఇంద్రకీలాద్రిపై అమ్మవారి ఆలయంతో పాటు మల్లేశ్వరాలయం, క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వరాలయం, నటరాజస్వామి ఆలయం ఉన్నాయి. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఈ ఆలయాలను సందర్శించి భక్తితో పూజలు చేస్తారు.

**దర్శన సమయాలు**

వేకువజామున 4 గంటల నుంచి 9 గంటల వరకు అమ్మవారిని దర్శనం చేసుకోవచ్చు. మధ్యాహ్నం భోగం సమయంలో కాసేపు దర్శనాన్ని నిలిపివేస్తారు.

ఆలయంలో చేసే ప్రధాన పూజలు: ఇంద్రకీలాద్రిపై ఖడ్గమాల, లక్ష కుంకుమార్చన, స్వర్ణపుష్పాలతో అర్చన, శ్రీ చక్రార్చన, చండీహెూమం, శాంతి కల్యాణం ప్రధానపూజలు.

ఖడ్గమాల పూజ తెల్లవారుజామున 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ సేవలో పాల్గొనే భక్తులు రూ. 516 చెల్లించి వేకువజామున 4 గంటలకు ఆలయానికి చేరుకోవాలి. రెండుగంటల పాటు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ పూజ జరుగుతుంది. ఒక టిక్కెట్టుపై దంపతులను అనుమతిస్తారు.

మిగతా పూజలకూ రుసుం.. రూ. 516 మాత్రమే. ఈ పూజలు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు జరుగుతాయి. ఒక టిక్కెట్టుపై దంపతులు పాల్గొనవచ్చు. ఈ పూజల కోసం ఉదయం 8 గంటలకే ఆలయానికి చేరుకోవాలి. ప్రధానమైన పూజల్లో స్వర్ణపుష్ప పూజ ఒకటి. ప్రతి గురువారం సాయంత్రం 5.15 గంటల నుంచి 6.30 గంటల వరకు అమ్మవారి అంతరాలయంలో 108 స్వర్ణపుష్పాలతో జరిగే ఈ పూజలో భక్తులు రూ. 2,500 చెల్లించి పాల్గొనవచ్చు. కేవలం ఏడు టిక్కెట్లు మాత్రమే ఇస్తారు.

రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 6.30 గంటల వరకు హారతుల సమయం. ఈ సమయంలో అమ్మవారి హారతులు తిలకించేందుకు రూ. 200 టిక్కెట్టు తీసుకుంటే.. ఒక టిక్కెట్టుపై ఇద్దరు చొప్పున అనుమతిస్తారు. స్థలాభావం కారణంగా కేవలం 20 టిక్కెట్లు మాత్రమే రోజూ సాయంత్రం 4 గంటల నుంచి దేవస్థానం అధికారులు కౌంటరులో విక్రయిస్తారు. దసరా ఉత్సవాలు, భవానీదీక్షలు, బ్రహ్మోత్సవాల సమయంలో కాకుండా ఈ పూజలు నిర్వహించుకోవచ్చు. పూజలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి శేషవస్త్రం, రవిక, లడ్డూప్రసాదం అందజేస్తారు.
దేవస్థానంలో నిర్వహించే పూజలు: ఇంద్రకీలాద్రిపై దేవస్థానంలో పరిమిత దినాల్లో నిర్వహించే ప్రత్యేక పూజల్లో భక్తులు ఉచితంగా పాల్గొనవచ్చు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు దర్బారు సేవ, ఆదివారం సాయంత్రం 7 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక సేవలు జరుగుతాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు కృష్ణానదీ తీరాన దుర్గాఘాట్‌లో కృష్ణమ్మకు పంచహారతులు ఇస్తారు. ఈ హారతులను భక్తులంతా తిలకించవచ్చు. దసరా రోజుల్లో భవానీలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తారు.
అన్నప్రసాద వితరణ: 1991 నుంచి ఇంద్రకీలాద్రిని దర్శించుకునే భక్తులకు శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తోన్నారు. భక్తులు అందించిన విరాళాలను బ్యాంకుల్లో డిపాజిట్ చేసి వాటిపై వచ్చే ఆదాయంతో రోజూ 5 వేల మందికి ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అన్నప్రసాద వితరణ చేస్తున్నారు.
రవాణా సౌకర్యాలు: విజయవాడ.. రైలు.. రోడ్డు.. విమాన మార్గాల్లో అనుసంధానమై వుంది. కోల్‌కతా- చెన్నై జాతీయరహదారిపై ఉన్న నేపథ్యంలో విజయవాడకు దేశం నలుమూలల నుంచి రోడ్డుమార్గంలో చేరడం చాలా సులభం. ఆపై ఇక్కడి పండిట్ నెహ్రూ సెంట్రల్ బస్‌స్టేషన్ నుంచి ఇంద్రకీలాద్రిపైకి ప్రతి 10 నిమిషాలకో సిటీ/ మెట్రో బస్సు చొప్పున ఉన్నాయి. అలాగే ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయి. సొంత వాహనాల ద్వారా అమ్మవారి సన్నిధికి చేరుకోవచ్చు. అలాగే విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ మెట్రో బస్సులతో పాటు ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు విస్తృతంగా లభిస్తాయి. గన్నవరం విమానాశ్రయం ద్వారా కూడా సుదూర ప్రాంతాల వారు సులభంగా విజయవాడ-ఇంద్రకీలాద్రిని చేరవచ్చు.వసతి సౌకర్యం: ఇంద్రకీలాద్రిపై మేడపాటి గెస్ట్‌హౌస్.. ఇంద్రకీలాద్రి గెస్ట్‌హౌస్‌ల్లో కలిపి మొత్తం (ఏసీ.. నాన్ ఏసీ) 55 గదులు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. వీటిని రోజుకు కనిష్ఠంగా రూ. 500 నుంచి గరిష్ఠంగా రూ. 1200 చొప్పున రుసుంతో కేటాయిస్తారు. ఇవి కాకుండా విజయవాడ నగరంలో పలు ప్రభుత్వ.. ప్రైవేటు వసతిగృహాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో వసతి గురించి భక్తులు ఇబ్బంది పడాల్సిన పనిలేదు. మరిన్ని వివరాలకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం వెబ్‌సైట్‌ను చూడవచ్చు.

# కాలభైరవుడు ఎవరు? శివాలయం బయట ఎందుకు ఉంటాడు?

**కాలభైరవుడిని పరమేశ్వరుడి పరిపూర్ణ అవతారంగా భావిస్తారు. బ్రహ్మవిష్ణువులను ఆవహించిన అజ్ఞానాన్ని తొలగించడానికి రుద్రుడి భృకుటిలోంచి పుట్టిన ఆ మహాశక్తిమంతుడు... దుష్టశిక్షకుడిగా, గ్రహపీడల్ని తొలగించే దేవుడిగా పూజలు అందుకుంటున్నాడు. వారణాసికి కాలభైరవుడే క్షేత్రపాలకుడు.**



**భైరవః పూర్ణ రూపోహి శంకరస్యపరాత్మనః**
**మూఢాస్తంవై నజానంతి మోహితాశ్శివమాయయా**

.అంటుంది శతరుద్రసంహితం. శివపురాణమూ, కాశీఖండమూ కాలభైరవుడి గొప్పదనాన్ని కొనియాడాయి. భైరవుడిని స్మరించుకోవడానికైనా ఓ యోగం ఉండాలంటారు. పక్కనే కాలభైరవక్షేత్రం ఉన్నా చాలా సందర్భాల్లో మనం పట్టించుకోం. లోపలికెళ్లాలన్న ఆలోచనా రాదు. అందుకో కారణం ఉందంటారు ఆధ్యాత్మికవేత్తలు. పరమశివుడు మనల్ని ఓరకమైన మాయాలో పడేస్తాడట. దీంతో... కాలభైరవుడి మహత్తును అర్థం చేసుకోలేకపోతామట. ఆ మాయాపొర తొలగిననాడు... పరమేశ్వరుడి పూర్ణాంశ అయిన కాలభైరవుడు కళ్ళెదుట దర్శనమిస్తాడు. కాలభైరవ ఉపాసన ప్రాచీనమైంది. భైరవుడిని పూజిస్తే గ్రహ దోషాలూ, అపమృత్యు గండాలూ తొలగిపోతాయనీ ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయనీ మంత్రశాస్త్రం చెబుతోంది. కాశీ మహానగరం, ఉజ్జయిని తదితర ప్రాచీన క్షేత్రాల్లో కాలభైరవుడి ఆలయాలున్నాయి.

**ఎవరీ కాలభైరవుడు...**

శివపురాణంలో కాలభైరవ వృత్తాంతం ఉంది. ఓసారి మహర్షులకు ఈశ్వర తత్వాన్ని అర్థం చేసుకోవాలన్న జిజ్ఞాస కలిగింది. ఎవరు చెబుతారా అని ఆలోచించారు. సృష్టికర్తను మించిన బ్రహ్మజ్ఞాని ఎవరుంటారు? నేరుగా బ్రహ్మ తపస్సు చేసుకుంటున్న మేరు పర్వతానికి వెళ్లారు. బ్రహ్మదేవుడు కూడా ఆ నిగూఢ రహస్యాన్ని తప్పక బోధిస్తానని మాటిచ్చాడు. అంతలోనే...సృష్టికర్త చుట్టూ ఓ మాయాపొరను సృష్టించాడు పరమేశ్వరుడు. దీంతో, మనసులో ఏ మూలనో ఉన్న అహంకారం బయటికొచ్చింది. 'పిచ్చి మహర్షులూ! పరమతత్వం గురించి చెప్పేదేముంది? నేనే ఆ మహాతత్వాన్ని. స్వయంభువును నేను. విధాతను నేను. సృష్టిస్థితిలయ కారకుడినీ నేను. మీ ప్రశ్నకు జవాబు కూడా నేనే..' అంటూ ప్రగల్భాలు పలికాడు. అక్కడే ఉన్న విష్ణుమూర్తికి ఆ మాటలు వినిపించాయి. మాయకే మాయలు నేర్పగలిగిన విష్ణుమూర్తిని కూడా మాయాపొర కమ్మేసింది. 'కాదుకాదు...నేనే గొప్ప' అంటూ వాదానికి దిగాడు. ఇద్దరూ కలసి వేదాల దగ్గరికెళ్లారు. వేదాలు పురుషరూపాన్ని ధరించి 'యదంతస్థాని భూతాని యత్సర్వం ప్రవర్తరే...' - సకల ప్రాణుల్నీ తనలో లీనం చేసుకున్నవాడైన రుద్రుడే పరమతత్వం అంటూ ఆ వేదపురుషుడు పరమేశ్వరుడిని కొనియాడాడు. ఓంకారం కూడా శివుడే సర్వేశ్వరుడని నిర్ధారించింది. అంతలోనే...దివ్యతేజస్సుతో ముక్కంటి ప్రత్యక్షం అయ్యాడు. ఆ ఆకారాన్ని చూసి బ్రహ్మ ఐదో తల ఫక్కున నవ్వింది. దీంతో శివుడు ఆగ్రహంతో వూగిపోయాడు. భృకుటి ముడిపడింది. అందులోంచి భయంకరమైన ఆకారంతో ఓ కాలపురుషుడు ఆవిర్భవించాడు. అతడే కాలభైరవుడు. భయంకరంగా ఉంటాడు కాబట్టి భైరవుడన్న పేరొచ్చింది. పాపాల్ని పరిహరించేవాడిగా 'పాపభక్షు' అయ్యాడు. కాలభైరవుడికి కాశీనగరం మీద ఆధిపత్యాన్ని ప్రసాదించాడు మహాదేవుడు. శివుడి ఆదేశాన్ని అనుసరించి ...తన వేలిగోటితో బ్రహ్మ ఐదో తలను తెగ నరికేశాడు కాలభైరవుడు. కానీ, ఆ తల కిందపడిపోకుండా భైరవుడి చేతికి అంటుకుపోయింది. అంతలోనే విష్ణువు చుట్టూ తిరుగుతున్న మాయ కూడా తొలగింది. శివతత్వాన్ని నోరారా మెచ్చుకున్నాడు. దీంతో, నాగభూషణుడు శాంతించి విష్ణుమూర్తిని ఆలింగనం చేసుకున్నాడు. చేతికి అంటుకున్న బ్రహ్మకపాలాన్ని మాత్రం కాలభైరవుడు వదిలించుకోలేకపోయాడు. ముల్లోకాలూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. కాశీనగరంలో కాలుపెట్టగానే, మహాద్భుతం జరిగినట్టు...కపాలం వూడిపడింది. దీంతో కాలభైరవుడు ఆనంద తాండవం చేశాడు. కాశీక్షేత్రంలోని ఆ ప్రాంతమే 'కపాలమోచన' దివ్యతీర్థంగా ప్రసిద్ధమైంది. ఇక్కడ పితృదేవతలకు తర్పణాలు ఇస్తారు. ఈ తీర్థానికి ఎదురుగా కాలభైరవుడు కొలువుదీరాడు. స్థానికులు 'లాట్ భైరవ' అని పిలుచుకుంటారు. ఈ క్షేత్రంలో మహాభైరవాష్టమిని ఘనంగా జరుపుతారు. కార్తికమాసంలోని కృష్ణపక్ష అష్టమినే...కాలాష్టమిగా, కాలభైరవ జయంతిగా జరుపుకుంటారు. మార్గశిర కృష్ణపక్ష అష్టమిని మహాభైరవాష్టమిగా నిర్వహించుకునే వారూ ఉన్నారు. ఆ రోజు కాలభైరవుడి సన్నిధిలో జాగరణ చేస్తారు.
పరమశివుడి ఆదేశం ప్రకారం...కాలభైరవుడే కాశీ క్షేత్రాధిపతి. ఏ ఆలయానికి వెళ్లినా ముందుగా క్షేత్ర పాలకుడిని సందర్శించుకోవడం ఆచారం. ఇక్కడ అష్టభైరవుల ఆలయాలున్నాయి. విశ్వనాథుడి ఆలయానికి కొద్దిదూరంలో కాలభైరవమూర్తి దర్శనమిస్తాడు. రకరకాల భయాలతో బాధపడేవారు ఇక్కడ రక్షరేకులు కట్టించుకుంటారు. దేవుడికి నైవేద్యంగా మద్యాన్ని సమర్పిచడం ఈ క్షేత్ర ప్రత్యేకత. మణికర్ణికాఘాట్ ప్రాంతంలో కాలభైరవుడిని మశాన్ (శ్మశాన)బాబాగా కొలుస్తారు. ఉజ్జయినిలో వెలసిన కాలభైరవుడు కూడా మహాశక్తిమంతుడని భక్తుల విశ్వాసం. దిల్లీ నగరంలోనూ కాలభైరవ క్షేత్రం ఒకటుంది.

# నిర్వచనీయమైన అనుభూతిని పంచే పాపికొండల విహారయాత్ర మళ్లీ మొదలు: పూర్తి వివరాలివే!





అందమైన పాపికొండల మధ్య బోటు ప్రయాణం ఓ అనిర్వచనీయమైన అనుభూతిని మిగిలిస్తుంది. చుట్టూ ఎత్తయిన పర్వతాలు, మధ్యలో పరవళు తొక్కే గోదారిపై బోటులో షికారు చేయడం..జీవితాంతం గుర్తుండిపోయేలా చిరస్మరణీయమైన తీపి గుర్తులను అందిస్తుంది. తూర్పు కనుమల్లోని దట్టమైన అడవులతో నిండిన పాపికొండల మధ్య బోటు ప్రయాణం చేయడానికి ఉవ్విళ్లూరుతుంటారు ప్రకృతి ప్రేమికులు. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల మధ్య సుమారు 40 కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ పాపికొండల బోటు ప్రయాణాన్ని ఏపీ ప్రభుత్వం పునరుద్ధరించింది. రాజమహేంద్రవరం నుంచి రాజమహేంద్రవరం నుంచి పాపికొండల విహార యాత్ర మొదలవుతుంది. దేవిపట్నం మండలంలోని పోశమ్మగండి గుడి వరకు రోడ్డు మార్గంలో సాగుతుంది. అక్కడినుండి లాంచిల్లో పూడిపల్లి, సిరివాక, కొల్లూరు మీదుగా పేరంటాలపల్లి ఈశ్వరాలయం వరకు సాగుతుంది. ఈ యాత్రలో గోదావరి చాలా తక్కువ వెడల్పుతో ప్రవహిస్తుంటుంది. దేవీపట్నం మండలంలోని కచ్చులూరు వద్ద లాంచీ ప్రమాదానికి గురి కావడం, సుమారు 50 మందికి పైగా ప్రయాణకులు జలసమాధి కావడంతో దీన్ని నిలిపివేసింది ప్రభుత్వం. ఆ తరువాత కరోనా వైరస్ పరిస్థితులు తలెత్తడంతో దీని పునరుద్ధరణలో జాప్యం చోటు చేసుకుంది. ఏపీలో ముందస్తు ఎన్నికలు – తేల్చేసిన సజ్జల..!!

11 బోట్లు అందుబాటులో.. మొత్తంగా పాపికొండల విహార యాత్ర కోసం ఏపీ ప్రభుత్వం 11 బోట్లకు అనుమతి ఇచ్చింది. వాటిలో రెండు పర్యాటక సంస్థ ఆధీనంలో నడిచేవి. మిగిలిన తొమ్మిది లాంచీలను ప్రైవేటు ఆపరేటర్లు నడిపిస్తున్నారు. 2019లో సంభవించిన బోటు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం అనేక కట్టుదిట్టమైన చర్యలను చేపట్టింది. పర్యాటకులు వాటిని తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. లైఫ్ జాకెట్ ధరించాలి. కరోనా వైరస్ ప్రొటోకాల్స్‌ను పాటించాలి. ఇదివరకటి నిబంధనలతో పోల్చితే.. ఈ సారి అనేక మార్పులు చేశారు అధికారులు. గత అనుభవాల నేపథ్యంలో– ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అమరావతిపై హైకోర్టులో మరో ట్విస్ట్? జగన్ సర్కార్ ముందు కీలక ప్రశ్న..! టికెట్ ధర.. పాపికొండల విహార యాత్రకు అధికారులు 1,250 రూపాయలను టికెట్ ధరగా నిర్ధారించారు. ఒక్కో పర్యాటకుడి రానుపోను ఛార్జీలు, నివాసం, భోజన వసతిని ఇందులోనే వసూలు చేస్తారు. ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా టికెట్లను బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా టికెట్ బుకింగ్ సౌకర్యం ఏపీ పర్యాటక సంస్థకు చెందిన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.
ఈ వెబ్‌సైట్ అడ్రస్.. ఆఫ్‌లైన్ ద్వారా టికెట్లను పర్యాటక కేంద్రాల కౌంటర్ల ద్వారా కొనుగోలు చేయవచ్చు. తిరుమలలో అత్యాధునిక టెక్నాలజీతో పటిష్టమైన ఆక్టోపస్ పోలీసు దళం ! పైలెట్ బోటు ఏర్పాటు.. ఎప్పుడూ లేనివిధంగా ఈ సారి కొత్తగా పైలెట్ బోటును ఏర్పాటు చేశారు అధికారులు. పైలెట్ బోటు ముందుగా వెళ్తుంది. పర్యాటకుల లాంచీలు దాన్ని అనుసరించాల్సి ఉంటుంది. పర్యాటకుల రక్షణ కోసం అయిదు చోట్ల కంట్రోల్‌రూమ్‌లను అందుబాటుకి తీసుకొచ్చింది. రెవెన్యూ, పోలీసు, పర్యాటక, జలవనరుల శాఖ సిబ్బంది ఈ కంట్రోల్ రూమ్‌లల్లో అందుబాటులో ఉంటారు. వాటి పర్యవేక్షణ బాధ్యతను స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌కు అప్పగించారు.
పైలెట్ బోటులో.. పర్యాటకుల బోట్లకు చుక్కానిలా ఉండే పైలెట్ బోటులో గజ ఈతగాళ్లతో కూడిన రెస్క్యూ టీమ్ అందుబాటులో ఉంటుంది. ఏదైనా అనుకోని ప్రమాదం ఎదురైతే.. పర్యాటకులను తక్షణమే కాపాడటానికి అవసరమైన తాళ్లు, అదనపు లైఫ్ జాకెట్లు, ఆక్సిజన్ వంటివి అందుబాటులో ఉంటాయి. తొలుత ఈ రెస్క్యూ టీమ్‌తో కూడిన పైలెట్ బోటు బయలుదేరాలి. దాన్ని పర్యాటకుల బోట్లు అనుసరించాల్సి ఉంటుంది. చివరన ఎస్కార్ట్ బోటులో శాటిలైట్ ఫోన్ కూడా అందుబాటులో ఉంటుంది. పైలెట్, ఎస్కార్ట్ బోటు లేనిదే పర్యాటకుల లాంచీలను తీసుకెళ్లడం నిషేధం.

# నదిలో హైలెస్సో హైలెస్సా.. సోమశిల నుంచి శ్రీశైలం వరకు బోటు షికారు.. సూపర్ అంటే సూపర్..

సోమశిలనుంచి శ్రీశైలం పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నదిఅందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు.సోమశిల పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నది అందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు .నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.





నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.

శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల – శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.
శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల – శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.
శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ



పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.
పర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.దపర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.
సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది.సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది. 7/ 9 సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.

# పర్యాటకులూ! బ్యాక్ ప్యాక్ సర్దుకోండి.. సియాచిన్ గ్లేసియర్ పిలుస్తోంది!






సియాచిన్ గ్లేసియర్. పర్యాటకులు, పర్వాతారోహాల స్వర్గధామం. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించినా సరే.. సియాచిన్ గ్లేసియర్ అంచులను ముద్దాడాలని కలలు కంటుంటారు. ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధ భూమిగా దీన్ని పరిగణిస్తుంటారు. ఒకవైపు చైనా, మరోవైపు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) మధ్య ఉండే ఓ చిన్న ప్రదేశం ఇది. వ్యూహాత్మకంగా భారత సైన్యానికి అత్యంత కీలకమైనది కూడా. కార్గిల్ యుద్ధ సమయంలో సియాచన్ గ్లేసియర్ పాత్ర చాలా ఉంది. ఆకాశాన్నంటే హిమాలయ పర్వత పంక్తుల మధ్య ఉండే ఈ ప్రాంతంలో కొద్దిరోజుల కిందటే సుమారు 130 టన్నుల చెత్తను ఏరివేశారు జవాన్లు. ఎంత అందమైనదో..అంతే ప్రమాదకరమైనది.. ఎంత అందమైనదో.. అంతే ప్రమాదకరమైనది కూడా. ఎందుకంటే– తరచూ ఇక్కడ మంచు తుఫాన్లు సంభవిస్తుంటాయి. గంటకోసారి వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటుంటాయి. ఏదో మట్టి పెళ్లల తరహాలో మంచు చరియలు విరిగి పడుతుంటాయి. దీన్నే అవలాంచ్ అంటుంటారు. అలాంటి సియాచిన్ గ్లేసియర్.. పర్వతారోహకులు, సాహస యాత్రికులు, పర్యాటకులకు రారమ్మని పిలుస్తోంది. సియాచిన్ గ్లేసియర్ లో పర్యాటకులకు అనుమతి ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని కల్పించడానికి ఉద్దేశించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడం, ఆ రాష్ట్రాన్ని రెండుగా విభజించి కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించిన తరువాత.. అభివృద్ధిపై దృష్టి సారించింది కేంద్ర ప్రభుత్వం. పారిశ్రామికంగా, మౌలిక సదుపాయాల కల్పన పరంగా పెద్దగా సౌకర్యాలు లేని జమ్మూ కాశ్మీర్ కు పర్యాటక రంగం ఒక్కటే ప్రధాన ఆదాయ వనరు. అందుకే– ఆ రంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే.. సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించడానికి పర్యాటకులకు అనుమతి ఇచ్చిందని అంటున్నారు.ఆ ఘనత కేసీఆర్‌దే: సిరిసిల్లలో మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు లడక్ కు పర్యాటకుల తాకిడి.. సియాచిన్ గ్లేసియర్ ప్రాంతాన్ని పర్యాటకుల సందర్శన కోసం తెరవడం వల్ల లడక్ భారీగా లబ్ది పొందుతుంది. ఈ ప్రాంతానికి చేరుకోవాలంటే లడక్ గుండా రాకపోకలను సాగించాల్సి ఉంటుంది. ఫలితంగా– అక్కడ రోడ్లు, హోటళ్లు, పర్యాటక రంగానితో ముడిపడి ఉన్న మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి ఎత్తయిన కుమార్ పోస్ట్ వరకూ వెళ్లడానికి కేంద్రం ప్రభుత్వం పర్యాటకులకు అనుమతి ఇచ్చింది. ఎప్పటి నుంచో సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించాలని భావిస్తోన్న పర్యాటకులకు ఈ నిర్ణయం ఓ వరంలా మారింది. ఏపీలో ముందస్తు ఎన్నికలు – తేల్చేసిన సజ్జల..!! ఎంపిక చేసిన జర్నలిస్టులు, కొందరు కూలీలకు మాత్రమే ఇప్పటిదాకా ఛాన్స్ ఇప్పటిదాకా సియాచిన్ గ్లేసియర్ ను స్థానికులు కూడా సందర్శించలేదంటే ఆశ్చర్యం వేస్తుంది. లడక్ గానీ, చుట్టు పక్కల గ్రామాల వారు గానీ సియాచిన్ ప్రాంతాన్ని సందర్శించలేదు. కారణం– ఆర్మీ. రెండు వివాదాస్పద దేశాలతో సరిహద్దులను పంచుకుంటున్న ప్రాంతం కావడం వల్ల ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలో ఉంచుకుంది సైన్యం. సాధారణ ప్రజలకు కూడా ఇక్కడికి రాకపోకలు కల్పించే అవకాశం ఇవ్వలేదు. సైన్యానికి అవసరమైన సామాగ్రిని చేరవేయడానికి ఎంపిక చేసిన కొందరు కూలీలు, ఆర్మీ సన్నాహకాలను కవర్ చేయడానికి కొందరు జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఇక ఎవ్వరైనా సియాచిన్ ను సందర్శించడానికి అవకాశం ఏర్పడింది.

సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.
లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి. హైదరాబాద్ నుంచి పర్యాటకశాఖ బస్సు ద్వారా సోమశిలకు చేరుకొని అక్కడి నుంచి శ్రీశైలానికి లాంచీలో వెళ్లి మరుసటి రోజు తిరిగి సోమశిలకు, అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకునేందుకు ఒక్కొక్కరికి ?4,999గా ధర నిర్ణయించారు.
లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి. హైదరాబాద్ నుంచి పర్యాటకశాఖ బస్సు ద్వారా సోమశిలకు చేరుకొని అక్కడి నుంచి శ్రీశైలానికి లాంచీలో వెళ్లి మరుసటి రోజు తిరిగి సోమశిలకు, అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకునేందుకు ఒక్కొక్కరికి ?4,999గా ధర నిర్ణయించారు.
ఈ ప్రయాణంలో పర్యాటకులకు శ్రీశైలంలో భోజనం, వసతి కూడా ఏర్పాటు చేశారు. ఇక నేరుగా సోమశిల నుంచి శ్రీశైలం వరకు ప్రయాణానికి రూ. 2000, అటు నుంచి వచ్చే ప్రయాణానికి రూ. 2,600గా ధరలు నిర్ణయించారు. చిన్న పిల్లలకు ఈ చార్జీల్లో కొంతమేర రాయితీలు కల్పించారు.
ఈ ప్రయాణంలో పర్యాటకులకు శ్రీశైలంలో భోజనం, వసతి కూడా ఏర్పాటు చేశారు. ఇక నేరుగా సోమశిల నుంచి శ్రీశైలం వరకు ప్రయాణానికి రూ. 2000, అటు నుంచి వచ్చే ప్రయాణానికి రూ. 2,600గా ధరలు నిర్ణయించారు. చిన్న పిల్లలకు ఈ చార్జీల్లో కొంతమేర రాయితీలు కల్పించారు.

సత్యమేవ జయతే


# పర్యాటక పండుగలు

పండుగలంటే దసరా, దీపావళిలే కాదు.. పండుగలంటే చాలా పండుగలున్నాయి. సాంప్రదాయ పండుగలు కొన్ని సాంస్కృతిక పండుగలు ఇంకొన్ని, పర్యావరణ పండుగలు కొన్నయితే, సాహిత్య పండుగలు ఇంకొన్ని.. ఇలాగే పర్యాటక పండుగలు కూడా జరుగుతాయి. మనకు తెలియని ఆ పండుగలేంటో చూద్దామా..భారతదేశవ్యాప్తంగా నిత్యం ఏదో ఒక సాంస్కృతిక సంగీత పండుగలు జరుగుతూనే ఉంటాయి. కొన్ని మతాలకు సంబంధించినవి అయితే ఇంకొన్ని కులాకు సంబంధించినవి. కొన్ని ప్రాంతాలకు సంబంధించినవి అయితే మరిన్ని వైవిధ్యాలకు సంబంధించినవి. అయితే ఈ ఉత్సవాలు ఉత్సాహాన్ని ఇచ్చేవిగా ఉంటాయి. అందుకోసం విదేశాల నుంచి కూడా వస్తుంటారు. సీజన్లను బట్టి రంగురంగుల అలంకరణలు చేసుకొని ఆకర్షిస్తుంటాయి. ప్రయాణాలను వివరించాలంటే, విశ్లేషించాలంటే అవి చేసి ఉండాలి. ప్రయాణాలు చేసేవాళ్లు తమ జీవితాన్ని సునాయసంగా బతికేస్తారని పలు అధ్యయనాలు వెల్లడించాయి. మానవ జీవితంలో ప్రయాణమనేది అతి ఉత్తేరపరిచే అంశంగా కూడా పలువురు అభిప్రాయపడ్డారు.





**దుంగరి మేళ, మనాలి**

భూతల స్వర్గంగా పిలిచే మనాలిలో ఏడాది మొత్తం ఏదో ఒక ఉత్సవం జరుగుతూనే ఉంటుంది. అక్కడ నిత్యం పర్యాటకుల రద్దీతో పండుగ వాతావరణం కనిపిస్తూనే ఉంటుంది. మరీ ముఖ్యంగా మనాలీలో జరిగే దుంగరి మేళలో సంస్కృతి సంప్రదాయాలు వెల్లివిరుస్తాయి. మంచుకురుస్తుంటే కొండప్రాంతాల్లో ఉండే ప్రజలు అంతా ఏకమై జరిపే ఈ పండుగకు అతిథులు వేల సంఖ్యలో వస్తుంటారు. దుంగరి అడవిలో ఉండే హదింబా అమ్మవారి జాతరకు పర్యాటకులు కిక్కిరిసిపోతారు.



**కొట్టియూర్ ఉత్సవం, కేరళ**

అందమైన అటవీప్రాంతంలో ప్రయాణం చేస్తుంటే రోడ్ల పక్కల ఏనుగులు, జింకలు పరుగెడుతుంటాయి. దట్టమైన అడవిలో ఉండే ప్రశాంతమైన వాతావరణంలో ఒక్కసారిగా గుడిగంటలు మోగుతుంటే భక్తి పారవశ్యంలో మునిగిపోతారు అక్కడికి వెళ్లిన వాళ్లు. బెంగళూరు, మైసూర్ నుంచి వెళ్లే సందర్శకులు ఎక్కువ కనిపిస్తారు. వైశాఖ మహోత్సవంగా పిలువబడే ఈ పండుగ మే నుంచి జూన్ మధ్య కాలం వరకు జరుగుతుంది. సమ్మర్ హాలీడేస్‌లో వెళ్లేవాళ్లు కొట్టియూర్ ఉత్సవాలకు వెళ్తే మరిచిపోలేని మధురానుభూతిని పొందుతారు.

**సమ్మర్ ఫెస్టివల్, ఊటి**

మంచు కొండల మధ్య జరిగే ఊటి సమ్మర్ ఫెస్టివల్ ఎవర్‌గ్రీన్ ప్రకృతి పండుగ. విదేశీయులు, ఊటి చుట్టుపక్కల ఉండే అడవిబిడ్డలు ఈ పండుగలో ఎక్కువ పాల్గొంటారు. అడవుల్లో పండించిన పంటలను అక్కడ అమ్మకానికి ఉంచుతారు. ప్రకృతి ఇచ్చే అరుదైన జాతి పండ్లు, కాయలు, మొక్కలను ఇక్కడ ప్రదర్శనకు ఉంచుతారు. మే నెల మొత్తం జరిగే ఈ సమ్మర్ ఫెస్టివల్‌లో రోజూ ఏదో ఒక కార్యక్రమం జరుగుతూనే ఉంటుంది.



**పోలో ఫెస్టివల్,లడఖ్**

ఇదొక క్రీడా ఉత్సవం. జూలై 11న ప్రారంభం అయి 17న ముగుస్తుంది. ఆరవ లడఖ్ పోలో ఫెస్టివల్‌లో ఈసారి గుర్రపు పందాలతో పాటు జానపద నృత్య సంగీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు, ఆర్చరీ వంటి పోటీలను నిర్వహించనున్నారు. చుట్టూ మంచు పర్వతాలు మధ్యలో ఉన్న చుసోత్ గ్రామంలో ఈ క్రీడా పండుగ జరుగనున్నది. మైనస్ డిగ్రీల చలిలో గుర్రాలు పరుగెడుతుంటాయి.





**సాగ దావ, సిక్కిం**

టిబెటియన్ క్యాలెండర్ ప్రకారం నాలుగో నెలలో జరిగే ఈ ప్రకృతి ఉత్సవం ఘనంగా జరుగుతుంది. జూన్ 17న ప్రారంభం కానున్న సాగ దావ ఉత్సవాలను సర్వం సిద్ధం చేస్తున్నారు నిర్వాహకులు. సాఖ్యముని పుట్టిన సందర్భంగా ఈ పండుగను జరుపుతారు. ఈ నెలలో మాంసం తినకుండా జంతువులను చంపకుండా నిష్ఠతో పవిత్రంగా ఉంటారు. కొందరు పావురాలను గాల్లోకి ఎగురవేసి శాంతిని కోరుతారు. ఈ నెలలో ప్రశాంతంగా ఉండడానికి ప్రయత్నిస్తే పాపాలన్నీ పోతాయని వారి నమ్మకం. మొక్కులు ఉన్నవారు రంగు రంగుల బట్టలతో తయారు చేసిన జెండాలను కడతారు.

**సమ్మర్ ఫెస్టివల్, షిమ్లా**

వేసవిలో విరామం కోరుకునే వాళ్లు షిమ్లాకు వెళ్లి తీరాలి. ఎండాకాలంలో అక్కడ జరిగే పలు ఉత్సవాలు దేశం నలుమూలల నుంచి వచ్చే సందర్శకులు ఇక్కడ సేదతీరుతారు. 19వ శతాబ్దం నాటి చర్చిలను చూసి ఇక్కడి ప్రకృతిని ఆస్వాదిస్తారు. ముఖ్యంగా షిమ్లాలో సమ్మర్ ఫెస్టివల్‌లో ప్రదర్శించే ఆహారం ఇంకెక్కడా లభించదు. షిమ్లాలో ఉండే కట్టడాలు, ఎత్తైన కొండలు, జలపాతాలు, ఆలయాలను సందర్శించాలంటే ఒక్కరోజు చాలదు. కేవలం షిమ్లా కాకుండా చుట్టు పక్కల ఉండే దర్శనీయ ప్రాంతాలకు కూడా వెళ్లాల్సి ఉంటుంది.



# ప్రకృతిని వీక్షిస్తూ..అనుభూతిని ఆస్వాదిస్తూ

**రైలు ప్రయాణమంటే తొందరగా, సురక్షితంగా గమ్యానికి చేర్చే మార్గం ఒక్కటే కాదు. దూర ప్రయాణాలను దగ్గరే చేసే మార్గం అంతకన్నా కాదు. ప్రయాణం చేస్తూ ప్రకృతిని వీక్షిస్తూ అనుభూతిని ఆస్వాదిస్తూ ఈ రైలు మార్గాల గురించి చదివేయండి. క్షణాలు నిమిషాలుగా, నిమిషాలు గంటలుగా, గంటలు రోజులుగా, రోజులు నెలలుగా క్యాలెండర్లు మారుతున్నాయి. కన్నుమూసి తెరిచేలోపు గడిచిపోవాల్సినవి గడిచిపోయి జ్ఞాపకాలుగా మిగిలిపోతున్నాయి. మనం గడిపిన క్షణాలు గొప్పగా ఉండాలంటే ప్రయాణాలు చేయాలి. గొప్ప ప్రయాణాలు గొప్ప జ్ఞాపకాలను ఇస్తాయి. ప్రయాణాలను, ప్రకృతిని ఇష్టపడే వాళ్లు జీవితంలో ఒక్కసారైనా ఇలాంటి రైలు ప్రయాణం చేయాలి. ప్రపంచంలో ఉన్న అత్యద్భుతమైన రైలు ప్రయాణాలివి..**

**గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్**

జెర్మాట్, సెయింట్ మోరిట్జ్ ప్రాంతాలను కలుపుతూ స్విట్జర్లాండ్‌లో నిర్మించిన అత్యంత అందమైన రైలు వంతెన మార్గమిది. దీనికి గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్ వే అని పేరు పెట్టారు. ఈ దృశ్యాన్ని చూడడం కంటే వెళ్లి అక్కడ ప్రయాణిస్తే బాగుంటుంది. ఈ దారి గుండా ప్రయాణిస్తే 91 సొరంగాలుంటాయి. 291 వంతెనలుంటాయి. గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్‌లో ఉన్న ఈ వంతెన సముద్ర మట్టానికి 6706 ఫీట్ల ఎత్తు ఉంటుంది. ఆరు పిల్లర్లు కలిగిన ఈ వంతెన చూడగానే ఆకర్షిస్తుంది.



**ది హాన్**

ప్రపంచంలో ఎక్కడా చూడని ప్రకృతి అందాలు ఈ ప్రయాణంలో చూడొచ్చు. ఆస్ట్రేలియాలోని ది హాన్ ట్రావెల్స్ నుంచి డార్విన్, ఆడిలైడ్ వరకు ప్రయాణించవచ్చు. ఇది సుమారు రెండు వేల కిలోమీటర్ల దూరం ఉంటుంది. సారవంతమైన ఎర్రనేలల మీద కనుచూపు మేర ఉండే మైదానాలలో నుంచి ఈ ప్రయాణం సాగుతుంది.

**ఫస్ట్ ప్యాసేజ్**

పర్వాతారోహకులు ఎక్కువగా వెళ్లే మార్గమిది. ఫస్ట్ ప్యాసేజ్ ఆఫ్ వెస్ట్ అని ఈ మార్గాన్ని పిలుస్తారు. ఎత్తైన పర్వతాలు, చుట్టూ పొగమంచు, కనుచూపు మేర కనిపించే అందమైన ప్రకృతి అందాల నెలవిది. సౌత్ బ్రిటిష్ కొలంబియా వాంకోవర్ మధ్య ఉన్న ఈ రైలు మార్గం అత్యంత సుందరమైన రైలు మార్గాలలో ఒకటి. నగరాలు, గ్రామాలతో సంబంధం లేకుండా దట్టమైన అడవుల మధ్య నుంచి రైలు వెళుతుంది. మధ్యలో కనిపించే సరస్సులు, చీకట్లో తారసపడే నగరాలు ఊహకు అందని అనుభవాన్నిస్తాయి.

**ట్రాన్స్- సైబీరియన్**

ప్రపంచంలోనే అతి పొడవైన రైలు మార్గాల్లో ఇది ఒకటి. రష్యా రాజధాని మాస్కో పశ్చిమాన ఉనన టెర్మినస్ వద్ద ప్రారంభమై, ట్రాన్స్ – సైబీరియరన్ ఉరల్ పర్వతాలపై నుంచి సైబీరియన్ అడవులను దాటుతూ వెళ్లాల్సి ప్రయాణమిది. ఇది రష్యా మొత్తం విస్తరించి ఉంటుంది. ప్రారంభమైన చోటు నుంచి గమ్యానికి చేరడానికి ఎనిమిది రోజులు పడుతుంది. ప్రపంచంలో అతిపెద్ద మంచి నీటి సరస్సు అయిన బైకాల్ మీది నుంచి ఈ కూడా ప్రయాణం సాగుతుంది.



**ట్రాన్స్ ఆల్పైన్**

న్యూజీలాండ్‌లని సౌత్ ఐలాండ్స్, క్రైస్టర్చ్ నుంచి ట్రాన్స్ ఆల్పైన్‌ల వరకు వెళ్లే రైలు ప్రయాణం అరణ్యాల మీదుగా వెళ్తుంది. ఉష్ణమండలాలు, వర్షారణ్యాలనుకూడా చూడొచ్చు. స్కాట్లాండ్‌లోని అతిపెద్ద నగరమైన గ్లాస్గో పట్టణంలో ఉన్న రైలు మార్గం ప్రయాణీకులను ఆకట్టుకుంటుంది. మరిచిపోలేని మధురానుభూతుల్ని మిగుల్చుతుంది. హ్యారీపోర్టర్, పలు వెబ్‌సిరీస్‌లలో ఈ లొకేషన్లను ఎక్కువ చూపించారు. ఇక సౌతాఫ్రికాలోని నమీబియా సఫారీ రైలు ప్రయాణం గురించి వర్ణించలేము. రెండు వేల కిలోమీటర్లు దట్టమైన అడవుల్లో , చుట్టుపక్కల జట్టువులు, నీటి కొలనులతో దర్శనమిస్తుంది. నదులు, జలపాతాలను దాటుకుంటూ వెళ్లే ఈ ప్రయాణం బాగుంటుంది. ఇలాంటివి మొత్తం ప్రపంచవ్యాప్తంగా పదకొండు ఉన్నాయి. జీవితంలో ఒక్కసారైనా ఇలాంటి ప్రయాణాలు చేసి ఆ అనుభూతిని పొందాలి.



# ఆరుతడి.. సిరుల దిగుబడి

జొన్న, మక్కజొన్నకు దక్కుతున్న మద్దతు ధర
వరికన్నా ఆరుతడి పంటలే మేలంటున్న రైతులు
ఆశాజనకంగా దిగుబడులు
పంటల సాగులో ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు
జొన్నకు రూ.5 వేలపైనే మద్దతు ధర

యాసంగిలో ఆరుతడి పంటలు పండించిన రైతులకు సిరుల వర్షం కురుస్తున్నది. అన్నదాతలు తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలను ఆర్జిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడం.. చెరువులు, కుంటలు, కాలువల్లో పుష్కలంగా నీరుండడంతో యాసంగిలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గత సీజన్ కన్నా 43 వేల ఎకరాల్లో పంటలు అధికంగా సాగయ్యాయి. ఇందులో ఆరుతడి పంటలైన మక్కజొన్న జొన్న, శనగ పంటల సాగు విస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే భారీగానే పెరిగింది. ప్రభుత్వం రైతులను ప్రతి వానకాలం, యాసంగి సీజన్లలో మొత్తానికి మొత్తం వరి పంటనే వేయకుండా ఇతరత్రా వాణిజ్య, ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయాధికారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నది. అయితే కొంతమంది రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పట్టించుకోకపోగా కొందరు రైతులు మాత్రం ఇతర పంటలు వేసి లాభాలను ఆర్జించారు. దీంట్లో భాగంగానే ఈ సంవత్సరం యాసంగి పంటలో జొన్న, మక్కజొన్న వేసిన రైతులు వరి పంటకు మించి లాభాలు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**జొన్నకు రూ.5వేల మద్దతు ధర**

ధర్పల్లి మండలంలోని మైలారం, సల్లగరిగె గ్రామాల్లోని రైతులు సుమారు 200 ఎకరాల మేర జొన్న పంట వేశారు. రైతులు ప్రధానంగా జొన్న విత్తనాలు అందించిన కంపెనీతోనే బైబ్యాక్ ఒప్పందం చేసుకున్నారు. దిగుబడి సైతం ఎకరాకు సుమారు 30 క్వింటాళ్లకు రావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మద్దతు ధర సైతం క్వింటా లుకు రూ.5వేలకు పైనే మద్దతు ధర చెల్లించి విత్తన కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. ఈ లెక్కన వరి పంటతో పోలిస్తే ఎంతో మేలని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మక్కజొన్నకు రూ.2,200 మద్దతు ధర**

ఈ యాసంగి పంటలో వరికి బదులు మక్కజొన్న పంటలు వేసిన రైతులు సైతం అధిక లాభాలను ఆర్జించారు. మండలంలో సుమారు 350 ఎకరాల మేర మక్కజొన్న పంటను వేయగా ప్రభుత్వం ప్రకటించిన రూ.1960ల మద్దతు ధర కన్నా ఎక్కువగానే వెచ్చించి ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. ఎకరానికి 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.

మక్కజొన్నకు మొదట రూ.2,100 నుంచి రూ.2,200 వరకు కూడా క్వింటాలుకు మద్దతు ధరను చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారు. దీంతో వరికి బదులు మక్కజొన్న పంట వేసినందుకు దిగుబడి బాగా వచ్చి మద్దతు ధర సైతం బాగా రావడంతో ఖర్చులు పోను నాలుగు రాళ్లు మిగిలాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

**ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు**

ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ఈ యాసంగిలో ధర్పల్లి మండలంలో 350 ఎకరాల్లో మక్కజొన్న, 200 ఎకరాల్లో జొన్న పంటను రైతులు సాగు చేశారు. అయితే పంట దిగుబడి సైతం బాగా వచ్చి పంటకు ఆశించిన దాని కన్నా ఎక్కువగానే మార్కెట్‌లో మద్దతు ధర లభించడంతో రైతులకు అధిక లాభాలు వచ్చి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా ఆరుతడి, వాణిజ్య పంటలు వేసి అధిక లాభాలు గడించవచ్చని మక్కజొన్న, జొన్న వేసిన రైతులు నిరూపించారు.

**జొన్న పంటతో అధిక లాభాలు**

యాసంగిలో నీటి ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశంతో వరికి ప్రత్యామ్నాయంగా జొన్న పంటను వేశాను. ఎకరం 12 గుంటల భూమిలో జిల్లా కేంద్రానికి చెందిన ప్రైవేట్ కంపెనీతో బైబ్యాక్ ఒప్పందం కింద విత్తనాలు కొనుగోలు చేసి పంట వేశాను. మొత్తంగా 38.40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటాలుకు రూ.5 వేల పైచిలుకు చెల్లించి కంపెనీ ప్రతినిధులు పంటను కొనుగోలు చేశారు. దీంతో ఈ సంవత్సరం జొన్న పంటను వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇదే విషయాన్ని ఇతర రైతులకు సైతం తెలియజేస్తున్నాను.

**ఈ సారి దిగుబడి బాగానే వచ్చింది**

ఈ యాసంగిలో మక్కజొన్నపంటను వేసినందుకు దిగుబడి బాగానే వచ్చింది. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ఖర్చులు పోను నాలుగు పైసల్ చూడగలుగుతున్నాం. క్వింటాలుకు రూ.2,060 చెల్లించి కొనుగోలు చేశారు. మా కన్నా ముందు ఇతరులకు రూ.2,200/-లకు క్వింటాలుకు చెల్లించారు. అయితే ఈ సంవత్సరం మక్కజొన్న వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. దిగుబడులు, లాభాలు బాగానే వచ్చాయి.



## శనగ కోత మరియు నిల్వలో పాటించాల్సిన మెళకువలు..!



యాసంగిలో శనగ, వేరుశనగ మరియు వరిని పండిస్తారు. ఈ పంటల ద్వారా వచ్చిన విత్తనాన్ని వచ్చే యాసంగి వరకు తగు జాగ్రత్తలతో నిల్వ చేసుకోవాలి లేనిఎడల కోత తర్వాత నిల్వ సమయంలో విత్తన నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంటుంది. విత్తనం కోసినప్పటి నుండి మరల అది భూమిలో విత్తే సమయం వరకు విత్తన నిల్వ సమయంగానే పరిగణించాలి. రైతులు పంట పక్వ దశను గుర్తించి సకాలంలో పంట కోత కోసి కోత అనంతరం మరియు తదుపరి నిల్వ సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే అధిక నాణ్యమైన పంట దిగుబడి తద్వారా అధిక నికరాదాయాన్ని పొందవచ్చు.

**పంట కోత సమయం :**

పంటను సరైన సమయంలో కోయడం చాలా ముఖ్యం సాధారణంగా శనగ పంట పూత దశ నుండి 50-55 రోజులలో పరిపక్వతకు చేరుతుంది.

**పంట కోత లక్షణాలు :**

కాయలు ఆకుపచ్చ రంగు నుండి గోధుమ రంగుకు మారినప్పుడు, ఆకులు పసుపు బారి, పూర్తిగా రాలిపోయి మొక్క అంత ఎండినప్పుడు పంట కోతకు చేపట్టవచ్చు ఈ సమయంలో సకాలంలో కోత కోస్తే గింజ అధిక నాణ్యతను కలిగి మార్కెట్లో మంచి ధర పలుకుతుంది. పంటను కూలీలు లేదా కంబ్కైన్డ్ హార్వెస్టర్‌తో కూడా కోయించవచ్చు. తక్కువ సమయంలో ఎక్కువ సామర్థ్యం కొరకు యంత్రాలని వాడాలి. వాడే ముందు యంత్రాలని శుభ్రపరచుకుంటే కల్తీలను నిరోధించవచ్చు. కోత సమయంలో అధిక వర్షపాతం, తేమ ఉన్నట్లయితే కీటకాలు మరియు శిలీంద్రాలు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

**నిల్వలో పాటించాల్సిన జాగ్రత్తలు :**

జన్యురీత్యా అధిక నాణ్యత గల ఆరోగ్యకర విత్తనం ఎక్కువ కాలం పాటు నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది, కానీ విత్తన నిల్వలో తగు జాగ్రత్తలు పాటించకపోవడం వలన ఆ విత్తనం నాణ్యతను కోల్పోయే అవకాశం ఉంటుంది, విత్తన నిల్వను ప్రభావితం చేసే అంశాలలో విత్తన తేమశాతం ముఖ్యమైనది. పంట రకాన్ని బట్టి విత్తనం తేమశాతం మారుతుంది. శనగలను 9% విత్తన తేమ వచ్చే వరకు ఎండలో మంచిగా ఆరబెట్టుకోవాలి. విత్తనాన్ని కోసిన వెంటనే కళ్లెంలో ఎండలో బాగా ఆరబెట్టాలి. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట సమయం వరకు ఆరబెట్టి దగ్గరకు చేర్చి టార్పాలిన్ పట్టాలతో కప్పి నిర్దిష్ట తేమశాతం వచ్చేవరకు రోజు కూడా ఇలానే చేయాలి. ఎక్కువ ఎండ సమయంలో ఆరబెట్టడం అంత మంచిది కాదు. నిర్దిష్ట తేమశాతం వరకు విత్తనాన్ని ఆరబెట్టడం వలన నిల్వ సమయంలో చీడపీడల బారిన పడకుండా విత్తన నాణ్యత క్షీణించకుండా ఉండి పంట నిల్వ సమస్యలు కొంత తక్కువగానే ఉంటాయి. విత్తనాన్ని పండిరచే ప్రదేశం యొక్క వాతావరణం కూడా విత్తన నిల్వను ప్రభావితం చేస్తాయి. పంట కోత సమయంలో విత్తన తేమశాతం మరియు విత్తన నిల్వకు ఉండవలసిన నిర్దిష్ట తేమశాతం, విత్తనం నిర్దిష్ట తేమశాతంకు వచ్చిన తర్వాత దాన్ని చెత్త చెదారం లేకుండా ప్రాసెసింగ్ ద్వారా శుద్ధి చేసుకోవాలి.

## మామిడిలో సూక్ష్మపోషకాలు సవరణ



**సూక్ష్మపోషకాలు లోపాలు రావడానికి గల కారణాలు :**

1. సరిగా చివకని సేంద్రియ ఎరువుల వాడకం, తగినంతగా సేంద్రియ ఎరువుల వాడకం
2. మోతాదుకి మించి నత్రజని, భాస్వరం వంటి ఎరువులను విరివిరిగా వాడడం వలన
3. బహుళ పోషక ఎరువులు (కాంప్లెక్సు) ఎరువులు అధికంగా వాడటం వలన
4. సున్నపు క్షారగుణం అధికంగా గల నేలలు
5. ఎక్కువ కాలం నీరు నిల్వ ఉండడం.

తెలంగాణలో మామిడి ఉత్పత్తి 10.23 లక్షల మెట్రిక్ టన్నులు. మామిడి ఉష్ణమండల పంట, సరాసరి 24-30సెల్సియస్ ఉష్ణోగ్రత మిక్కిలి అనుకూలము.

ఫలరాజు అయిన మామిడి సాగుకు మన రాష్ట్రంలోని వాతావరణము చాలా అనుకూలంగా ఉండి మంచి నాణ్యమైన దిగుబడిని ఇస్తుంది.

మన రాష్ట్రములో పండిరచే మామిడి పండ్లు మన దేశములోనే కాక ఇతర దేశాల వారు కూడా దిగుమతి చేసుకొని ఇష్టంగా తింటున్నారు.

1. జింక్
2. బోరాన్
3. ఇనుముధాతు
4. కాల్షియం

సువాసన వెదజల్లే మల్లెల సాగుకు వేళాయె.!

**1. జింక్**

**లక్షణాలు :**

. జింకు లోపం సాధారణంగా చౌడు నేలల్లో ఎక్కువగా కనిపిస్తుంది.

. జింకు లోపమున్న నేలల్లో మొక్కల పెరుగుదల క్షీణించి, పాలిపోయి చనిపోతాయి.

. పెరుగుదల దశలలో జింకు లోపమున్న ఆకులు చిన్నవిగా మారి, సన్నబడి, పైకి లేదా క్రిందికి ముడుచుకొని పోతాయి.

. జింక్ లోపమున్న మొక్కలలో కణుపుల మధ్యదూరం తగ్గిపోయి, ఆకులు గులాబి రేకుల వలె గుబురుగా తయారవుతాయి.

. మొక్కల పెరుగుదల క్షీణించి, కాయల పెరుగుదల, నాణ్యత మరియు దిగుబడి తగ్గిపోతుంది.

**నివారణ :**

కాయలు కోసిన వెంటనే జూన్-జూలై మాసాల్లో 15 రోజుల వ్యవధిలో 2 సార్లు లీటరు నీటికి 5 గ్రా. జింక్ సల్ఫేట్‌తో పాటు 10 గ్రా. యూరియాను మరియు 0.1 మి.లీ. స్టికర్/వెట్టర్ (ఇన్‌డోట్రాన్ లేదా (టైటాన్) కలిపి పిచికారి చేయడం వలన జింకు లోపాన్ని నివారించవచ్చు.

గొర్రెల ఆంత్రాక్స్ లేదా దొమ్మ వ్యాధి లక్షణాలు మరియు వ్యాప్తి గురించి తెలుసుకుందామా.!

**2. బోరాన్ :**

**లక్షణాలు :**

. చెట్ల ఆకులు కురచబడి, ఆకు కొనలు నొక్కుకుపోయినట్లయి పెళుసుగా తయారవుతాయి.

. కాయ దశలో కాయలు పగుళ్లు చూపడం సర్వసాధారణంగా కనబడే లక్షణం

**నివారణ :**

. బోరాన్ లోప నివారణకు ప్రతి మొక్కకు 100 గ్రా. బోరాక్స్ భూమిలో వేయాలి లేదా 0.1- 0.2% బోరాక్స్ లేదా బోరికామ్లం కొత్త చిగురు వచ్చినపుడు 1 లేదా 2 సార్లు పిచికారి చేయాలి.

**3. ఇనుముధాతు లోపం :**

**లక్షణాలు :**

. చెట్ల ఆకులు పచ్చదనం కోల్పోయి తెల్లగా పాలిపోతాయి.

. ఆకుల సైజు తగ్గిపోయి, తీవ్రమైన లోపం ఉన్న ఎడల మొక్కల ఆకులు పై నుండి క్రిందికి ఎండిపోతాయి.

. ఇనుముధాతు లోపం సాధారణంగా సున్నపురాయి నేలలో కనబడుతుంది.

**నివారణ :**

. 2.5 గ్రా. అన్నబేధి - 1 గ్రా. నిమ్మ ఉప్పు లేదా ఒక బద్ద నిమ్మకాయ రసం లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.